**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 99 | బుధవారం, నవంబర్ 6, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2







# దేశంలో తీవ్రస్థాయిలో కుల వివక్ష

**అనేక మంది జీవితాలను నాశనం చేస్తోంది**

**దీనిపై సవాల్‌కు మోదీ ముందుకు రావట్లేదేం?**

**కులగణనపై సంప్రదింపుల సదస్సులో రాహుల్**

**బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు అందిస్తాం**

**కులగణన మా ప్రభుత్వ బాధ్యత: సీఎం రేవంత్**

కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. మంగళవారం సాయంత్రం నగరానికి వచ్చిన ఆయన.. బోయిన్‌పల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

హైదరాబాద్, నవంబరు 5 : తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న కులగణన.. దేశానికే ఒక నమూనా కానుందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇక్కడ చేపట్టే కులగణనలో ఏమైనా లోటుపాట్లు జరిగితే.. దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించేటప్పుడు వాటిని సరి చేసుకుంటామని చెప్పారు. ఈ కులగణన ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంభాషణలాగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపట్టడం పట్ల తాను గర్వపడుతున్నానని, రాష్ట్ర నాయకత్వాన్ని అభినందిస్తున్నానని చెప్పారు. మంగళవారం టీపీసీసీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కులగణనపై నిర్వహించిన సంప్రదింపుల సదస్సుకు రాహుల్‌గాంధీ హాజరయ్యారు. వివిధ సంఘాలు, వర్గాల నుంచి కులగణనపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం సదస్సునుద్దేశించి రాహుల్ మాట్లాడుతూ.. దేశంలో కులవివక్ష చాలా తీవ్రంగా, లోతుగా ఉందన్నారు. రాజకీయ, న్యాయ, కార్పొరేట్ వ్యవస్థలు సహా అన్ని చోట్లా ఈ వివక్ష ఉందని, దానిని ఎదుర్కొంటున్నవారికి మాత్రమే ఆ బాధ తెలుస్తుందని అన్నారు. అనేక మంది జీవితాలను, ఆత్మవిశ్వాసాన్ని ఇది నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తారని, అయితే అది ఏ స్థాయిలో ఉందో లెక్కించి దేశ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం

(మిగతా 2వ పేజీలో)


# తప్పు చేసి.. ఎదురు దాడా?

**పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో జగన్ చెప్పినవన్నీ అసత్యాలే**

**::: జగన్‌పై చంద్రబాబు ఆగ్రహం**


అమరావతి, నవంబరు 5 : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ రాష్ట్ర ప్రయోజనాలను ఘోరంగా దెబ్బతీశాడని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో జగన్ చెప్పినవన్నీ అసత్యాలేనని స్పష్టం చేశారు. పోలవరం విషయంలో రాష్ట్రానికి తీరని ద్రోహం చేసి.. కూటమి ప్రభుత్వం ఎత్తు తగ్గించేందుకు అంగీకరించిందంటూ సిగ్గులేకుండా తన పత్రికలో రాతలు రాస్తున్నారని సమీక్ష సందర్భంగా మండిపడ్డారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు కేంద్రం కుదించినా కూటమి ప్రభుత్వం తలొంచుకుందని.. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తోందని జగన్ 'ఎక్స్'లో పెట్టిన పోస్టుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడే తొలి దశలో 41.15 మీటర్లు.. రెండో దశలో 45.72మీటర్ల ఎత్తు అంటూ కొత్తవాదన తెచ్చారని.. మొదటి విడతలో 41.15 మీటర్ల కాంటూరులో పోలవరం

(మిగతా 2వ పేజీలో)



## కేంద్ర నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు!

తరుగు, తాలు సమస్య ఉండదు: ఉత్తమ్



## భద్రాద్రి కొత్తగూడెంలో 10 కోట్లతో సీవోఈ!

తుమ్మల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం

సహజ, సేంద్రియ వ్యవసాయానికి ఊతం



## రాహుల్.. ఆరు గ్యారెంటీల అమలు ఏమైంది?

తెలంగాణ మోడల్‌పై మహారాష్ట్రలో ప్రకటనలా?: సంజయ్



# అంతులేని ఉత్కంఠ

## అమెరికా ఎన్నికల్లో భారీగా ఓటింగ్

**కిక్కిరిసిన పోలింగ్ బూత్‌లు**

**కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ హోరాహోరీ**

**తొలి ఫలితంలో చెరి సగం.. డిక్స్‌విల్లేలో చెరో 3 ఓట్లు**



వాషింగ్టన్: అమెరికా చరిత్రలోనే అత్యంత హోరాహోరీగా సాగిన ప్రచార ఘట్టానికి తెర పడింది. అధ్యక్ష ఎన్నికల్లో అతి కీలకమైన పోలింగ్ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంల్లో నిక్షిప్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4.30) నుంచే పోలింగ్ బూత్‌ల ముందు జనం భారీగా బారులు తీరారు. అమెరికాలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో సమయానికి పోలింగ్ మొదలవుతుంది. కనెక్టికట్, వ్యోమింగ్, ఇండియానా, కెంటకీ, మైన్ వంటి రాష్ట్రాల్లో ఉదయం ఆరింటికిబీ అరిజోనా, అయోవా, లూసియానా, విస్కాన్సిన్ తదితర రాష్ట్రాల్లో 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. డెమొక్రాట్ల అభ్యర్థి కమలా హారిస్, ఆమె రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్ నువ్వా నేనా అన్నట్టుగా తలపడుతున్నట్టు ఓటింగ్ సరళిని బట్టి తెలుస్తోంది. దాంతో ఎవరు గెలుస్తార్నది రాజకీయ పండితుల అంచనాలకు కూడా అందడం లేదు. ఈసారి స్వింగ్ స్టేట్స్‌తో పాటు పలు ఇతర రాష్ట్రాల్లో కూడా గెలుపోటముల మధ్య తేడా అతి స్వల్పంగానే ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అభ్యర్థులిద్దరిలో ఎవరు గెలిచినా రికార్డే కానుండటం విశేషం. హారిస్ నెగ్గితే అమెరికాలో అత్యున్నత పీఠాన్ని అధిష్టించిన తొలి మహిళగా నూతన చరిత్ర సృష్టిస్తారు. నల్లజాతి, ఆసియా, భారత మూలాలున్న తొలి అధ్యక్షురాలు కూడా అవుతారు. అదే ట్రంప్ గెలిస్తే గత 132 ఏళ్లలో ఒకసారి అధ్యక్షునిగా చేశాక కొన్నేళ్ల విరామం తర్వాత మళ్లీ ఆ పదవి చేపట్టిన తొలి వ్యక్తిగా రికార్డులకెక్కుతారు. ప్రచారం పొడవునా వారి మధ్య తీవ్ర విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, వాదనలు సాగడం తెలిసిందే. 16 కోట్ల పై చిలుకు ఓటర్లలో సగానికి సగం, అంటే దాదాపు 8 కోట్ల మంది ఈసారి ముందస్తు, పోస్టల్ తదితర పద్ధతుల్లో ఇప్పటికే ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం. మంగళవారం సాయంత్రం ఆరింటికి (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 11.30కు) పోలింగ్ ప్రక్రియ

(మిగతా 2వ పేజీలో)

# సగం భూములు బాంబులు వేసి, భయపెట్టి లాక్కున్నవే: పవన్ కల్యాణ్

**పల్నాడు జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్**

**సరస్వతి పవర్ కంపెనీ భూముల పరిశీలన**

**బాంబులు వేసి, భయపెట్టి భూములు రాయించుకున్నారని ఆరోపణ**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ పల్నాడు జిల్లాలో సరస్వతి పవర్ భూములను పరిశీలించారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని జగన్ సాగించిన దోపిడీకి నిదర్శనం సరస్వతి పవర్ కంపెనీ అని వ్యాఖ్యానించారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాలు భయపెట్టి తీసుకున్నారని వెల్లడించారు. ఈ విధంగా లాక్కున్న భూముల్లో ఒక్క వేమవరం మండలంలోనే 20 ఎకరాలు ఉన్నాయని తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు అండగా ఉంటామని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. 400 ఎకరాల అటవీ భూమిని రెవెన్యూ భూమిగా మార్చేశారని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి

(మిగతా 2వ పేజీలో)

## చిన్న వెంకన్న ఆలయంలో

# అధికారులు రూటే వేరు?

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ నవంబర్ 5 ద్వారకాతిరుమల. : ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ లో ప్రాముఖ్య దేవాలయాల్లో మరొకటి ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో అన్నీ దేవాలయంలో రూట్ వేరు ఇక్కడ ద్వారకాతిరుమల అధికారులు రూటే వేరే. పూర్తి వివరాల్లోకెళితేబీ ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒక్కసారి ఏ అధికార అయినా ఉద్యోగాలు మార్చాలి. ఈ దేవాలయంలో ఎండోమెంట్ జీవో ప్రకారం ఎందుకు మార్చట్లేదు ఈ చిన్న వెంకన్న ఆలయంలో సూపర్నెంట్ నుండి అదే సీట్లో కూర్చుంటున్న ఓ అధికారి మీద కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. కమిషనర్ ఆర్డర్ ప్రకారం ప్రతి మూడు నెలలకి ఒక స్థానం నుండి మరొక స్థానానికి ఉద్యోగం మార్చాలి, కమిషనర్ ఆర్డర్ ఎలా పక్కన పెట్టారు. అసలు ఆ కర్రపెత్తనం అధికారి నీ అదే సీట్లో మూడు సంవత్సరాలుగా నుండి ఎలా కొనసాగిస్తున్నారు. కనీసం అధికారికి పర్మినెంట్ ఎంప్లాయ్ వారిని ఎక్కడ వెయ్యాలి. కాంటాక్ట్ ఉద్యోగాలు వారిని ఎక్కడ వెయ్యాలి తెలియట్లేదు అని కొంతమంది తోటి ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ అధికారికి నచ్చిన వారికి నచ్చిన చోట ఉద్యోగాలు కొనసాగిస్తున్నారని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి అసలు ఆ అధికారికి ఏమైనా ముడుపులు వెళ్తున్నాయా అన్ని కొన్ని ఆరోపణలు వస్తున్నాయి. ప్రసాదం తయారీ కేంద్రం వద్ద కాంటాక్ట్ గుమస్తా మూడు సంవత్సరాలుగాఎలా కొనసాగిస్తున్నారు భక్తులు ప్రశ్నిస్తున్నారు.



# దేశంలో తీవ్రస్థాయిలో కుల వివక్ష

ఉందని పేర్కొన్నారు. తాను ఈ విషయాన్ని అడిగితే.. దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానంటూ ప్రధాని మోదీ, బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిజం మాట్లాడితే దేశాన్ని విభజించినట్లా? అని ప్రశ్నించారు.

### వాస్తవం బహిర్గతం కావాలి..

దేశంలోని అన్ని మతాలు ప్రాథమికంగా చెప్పేది సత్యం, అహింస అని, అందుకే దేశంలో కుల వివక్ష ఉందన్న సత్యం బహిర్గతం కావాలని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, మైనారిటీలు, మహిళలు, ఇతరులు ఎంత మంది ఉన్నారో లెక్కించడంతో పాటు ఆయా వర్గాలకు దేశ సంపద ఏ మేరకు పంపిణీ జరిగిందన్నదీ తెలుసుకోవాలంటున్నామని పేర్కొన్నారు. అలాగే కార్పొరేట్, న్యాయ వ్యవస్థల్లో, ఆర్మీలో ఆయా వర్గాలవారు ఏ మేరకు ఉన్నారు, జనరల్ కేటగిరీలో పేదలు ఎంత మంది ఉన్నారన్నదీ వెలికి తీయాలంటున్నామని తెలిపారు. కులగణన.. ఎక్స్‌రే లాంటిదని పేర్కొన్నారు. కుల వివక్ష ద్వారా ప్రయోజనం పొందుతున్నవారే.. కుల వివక్ష ఏ మేరకు ఉందన్న సత్యాన్ని ప్రజలు తెలుసుకోకూడదని భావిస్తున్నారని ఆరోపించారు. కుల వివక్షపై సవాల్ చేయడానికి ప్రధాని మోదీ ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. కార్పొరేట్ న్యాయవ్యవస్థ, మీడియా రంగంలో దళితులు, ఆదివాసీలు, బీసీలు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవడానికి ప్రధాని ఎందుకు వెనకాడుతున్నారని నిలదీశారు. తాము జాతీయ స్థాయిలో కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని బద్దలు కొడతామని పార్లమెంటు సాక్షిగా చెప్పానని గుర్తు చేశారు.

### కులగణనలో ప్రశ్నలను ప్రజలే నిర్ణయించాలి

కులగణనలో అడిగే ప్రశ్నలను అధికారులు కూర్చుని నిర్ణయించడానికి తాను వ్యతిరేకమని రాహుల్‌గాంధీ తెలిపారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలన్నది ప్రజలే నిర్ణయించాలని అభిప్రాయపడ్డారు. కులగణన కేవలం కులాల గణన మాత్రమే కాదని, వివక్ష, అసమానతలు ఎదుర్కొంటున్నవారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఇది సాధనంగా మారుతుందని అన్నారు. ఈ కులగణన వివరాలతో పాలనా విధానం, రాబోయే తరాల భవిష్యత్తు రూపకల్పన జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో వివక్ష ఉందన్నది సత్యమని, దేశం ఆర్థికంగా, సంతోషంలో శక్తివంతమైన దేశంగా మారాలంటే కుల వివక్ష ఎంత మేరకు ఉందో, దాని స్వభావమేంటో తెలుసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ సత్యం తెలియకుండా ప్రజలకు జవాబుదారీ అయిన రాజకీయ నాయకుడు వారి వద్దకు పోకూడదని రాహుల్ అభిప్రాయపడ్డారు.

### కులగణన మా ప్రభుత్వ బాధ్యత: రేవంత్

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వేను తమ ప్రభుత్వం బాధ్యతగా భావించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పౌర సమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్‌గాంధీ ఇక్కడికి రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలని అన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలన్నదే రాహుల్ ఆలోచన అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించేందుకు అడుగు ముందుకు వేశారని, ఆయన ఇచ్చిన మాటను నెరవేర్చడమే తమ కర్తవ్యమని చెప్పారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్‌కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు 3076 మంది (9.8%), ఈడబ్ల్యూఎస్ వారు 2774 మంది (8.8%) ఉంటే.. ఓబీసీలు 17,921 మంది (57.11%), ఎస్సీలు 4828 (15.3%) మంది, ఎస్టీలు–2783 (8.8%) మంది ఉన్నారని సీఎం వివరించారు. ఇది తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. "మనది రైజింగ్ తెలంగాణ. దేశానికి రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడమే మన కర్తవ్యం. కులగణన పూర్తిచేసి.. బీసీలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తాం" అని రేవంత్ అన్నారు.

### మాట నిలబెట్టుకున్న రాహుల్‌గాంధీ..

రాహుల్‌గాంధీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కుల గణన చేపడుతుందని ప్రకటించారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క గుర్తు చేశారు. రాహుల్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతోందని అన్నారు. ఇచ్చినమాటను ఆయన నిలబెట్టుకున్నారని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ ఏ విషయంలోనైనా మాట ఇచ్చారంటే అమలు చేసి తీరతారని అన్నారు. కులగణనతో అది మరోసారి నిరూపితమైందని కొనియాడారు. కులగణన చేపట్టడం ద్వారా దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కాగా, కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ సదస్సులో తీర్మానాన్ని ఆమోదించారు. సదస్సులో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా 500 నుంచి 600 మంది దాకా కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొ పాల్గొన్నారు. సాయంత్రం 4.45 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకున్న రాహుల్‌గాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. సదస్సులో పాల్గొన్న అనంతరం రాహుల్ ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి వెళ్లి పోయారు.

### కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు

బోయిన్‌పల్లి: కులగణనపై సంప్రదింపుల సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలకు పాస్‌లు లేకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ రాక నేపథ్యంలో చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి భారీ జనసమీకరణ చేశారు. ముఖ్యంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో సుమారు 5వేల మందిని సమీకరించారు. దారిలో కటౌట్లు ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి రాహుల్‌కు స్వాగతం పలికారు. అయితే పాస్‌లు లేనివారిని పోలీసులు అనుమతించలేదు. ఇదిలా ఉండగా.. రాహుల్ కాన్వాయ్ వెళ్లే రహదారిలో పలు చోట్ల బీఆర్ఎస్ నాయకులు.. పారిశ్రామికవేత్త అదానీతో సీఎం రేవంత్ కలిసి ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం తెల్లవారుజామున వాటిని తొలగించారు. కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన కొందరు బీఆర్ఎస్ నేతలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి.. రాహుల్ సమావేశం ముగిసిన తర్వాత విడిచిపెట్టారు.

# అంతులేని ఉత్కంఠ





పూర్తవుతుంది. ఆ వెంటనే రాష్ట్రాలవారీగా ఎక్కడికక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టినా తుది ఫలితం తేలడానికి కొద్ది రోజులు పట్టవచ్చు. అయితే విజేత ఎవరన్న దానిపై ఓటింగ్ ముగిసిన కొద్ది గంటల్లోనే స్పష్టత వచ్చే అవకాశం లేకపోలేదు. దాంతో ఇక అందరి కళ్లూ ఫలితాలను తేల్చడంలో కీలకమైన స్వింగ్ రాష్ట్రాలపైనే ఉన్నాయి. మహిళల ఓటు కూడా ఈసారి కీలకంగా మారుతుందని భావిస్తున్నారు.

### అమెరికా చరిత్రలోనే కీలకమైన రోజు: ట్రంప్

మంగళవారాన్ని అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన రోజుగా ట్రంప్ అభివర్ణించారు. "పోలింగ్ రోజు వచ్చేసింది! భారీ సంఖ్యలో వచ్చి ఓటేయండి" అంటూ లక్షలాది మంది అభిమానులు, మద్దతుదారులకు మంగళవారం ఆయన ఈ మెయిళ్లు పంపారు. అమెరికాను మరోసారి గొప్ప దేశంగా మలచుకుందాం. మీరు ఓటేయకుండానే వెనుదిరగాలని రాడికల్ కమ్యూనిస్టు డెమొక్రాట్లు ఆశిస్తున్నారు. మనమంతా కలిసి వారి ఆశలను వమ్ము చేద్దాం" అంటూ పిలుపునిచ్చారు.

### జీవనవ్యయం తగ్గిస్తా: హారిస్

ప్రెసిడెంట్‌గా తన విజయం ఇప్పటికే ఖాయమైపోయిందని హారిస్ పేర్కొన్నారు. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించడం, వెన్ను విరిగిన వలసల విధానాన్ని సరిచేయడం తన తొలి ప్రాథమ్యాలని ప్రకటించారు. మంగళవారం ఆమె పిట్స్‌బర్గ్‌లో న్యూస్‌రేడియో మార్నింగ్ షోలో పాల్గొన్నారు. ధరాభారానికి ముకుతాడు వేసేందుకు తనవద్ద ఇప్పటికే ప్రణాళిక సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

### ఫ్లోరిడాలో ఓటేసిన ట్రంప్

ట్రంప్ ఫ్లోరిడాలో ఓటేశారు. మంగళవారం ఉదయం భార్య మెలానియాతో కలిసి తన నివాసం సమీపంలోని పామ్‌బీచ్‌లోని పోలింగ్ బూత్‌లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. హారిస్ ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేయడం తెలిసిందే. అధ్యక్షుడు జో బైడెన్ కూడా తన స్వస్థలం డెలావేర్‌లో కొద్ది రోజుల ముందే ఓటేశారు.

### డిక్స్‌విల్ నాచ్‌లో తొలి ఫలితం

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓ బుల్లి కౌంటీలో 'తొలి ఫలితం' వచ్చేసింది. పోలింగ్ మొదలైన కొద్ది గంటల్లోనే అక్కడ కౌంటింగ్ కూడా పూర్తవమే ఇందుకు కారణం. న్యూహాంప్‌షైర్ రాష్ట్రంలోని డిక్స్‌విల్ నాచ్‌లో కేవలం ఆరుగురు ఓటర్లే ఉన్నారు. అక్కడ 60 ఏళ్లుగా అర్ధరాత్రి ఓటు హక్కు వినియోగించుకునే సంప్రదాయముంది. దాని ప్రకారం మంగళవారం మొదలవుతూనే (సోమవారం అర్ధరాత్రి దాటగానే) పోలింగ్ మొదలైంది. ఆరుగురు ఓటర్లే ఉండటంతో కాసేపటికే పోలింగ్, ఆ వెంటనే కౌంటింగ్ కూడా ముగిశాయి. హోరాహోరీ పోరుకు అద్దం పట్టేలా హారిస్, ట్రంప్‌కు చెరో మూడు ఓట్లు పడటం విశేషం. కెనడా సరిహద్దు సమీపంలో ఉండే డిక్స్‌విల్‌కు అమెరికా ఎన్నికల్లో తొలి ఫలితం వచ్చే ప్రదేశంగా పేరుంది. అమెరికాలో కొన్ని రాష్ట్రాల్లో ఉదయం ఆరింటికి, మరికొన్నింట్లో 7, 8, 9 గంటలకు పోలింగ్ మొదలవుతుంది.

## తప్పు చేసి.. ఎదురు దాడా?

పూర్తి చేసేందుకు రూ.10,911.06 కోట్లు కావాలంటూ 2022 జనవరి పదో తేదీన కేంద్రాన్ని కోరారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2023 అక్టోబరులో కేంద్ర జల సంఘం తొలి దశకు ఆమోదం తెలిపిందన్నారు. సవరించిన అంచనా వ్యయం రూ. 30,436.95 కోట్లకు ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర జలశక్తి శాఖ సమ్మతించిందని చెప్పారు. సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరించి.. ప్రజలు ప్రతిపక్ష హోదాను కూడా ఇవ్వకపోయేసరికి.. తాను చేసిన తప్పులన్నిటినీ కూటమి ప్రభుత్వంపైకి నెట్టి సొంత పత్రికలో రాసుకుంటున్నాడని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల కాంటూరు ఎత్తులో నిర్మిస్తామని తేల్చిచెప్పారు.

## కేంద్ర నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు!

### ::: తరుగు, తాలు సమస్య ఉండదు: ఉత్తమ్

హైదరాబాద్, నవంబరు 5 : కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. బ్యాంకు గ్యారెంటీ తీసుకున్న తర్వాత మిల్లర్లకు ధాన్యం అప్పగిస్తామన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ అప్పగించగానే బ్యాంకు గ్యారెంటీలను మిల్లర్లకు తిరిగి ఇచ్చేస్తామని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైస్ మిల్లుల పరిశ్రమకు అండగా ఉంటామని, ప్రభుత్వం, మిల్లర్లు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని ఉత్తమ్ సూచించారు. తేమ శాతంపై రైతులకు అవగాహన కల్పించాలని, కొనుగోళ్లలో తరుగు, తాలు సమస్యలు లేకుండా చేస్తామని తెలిపారు. ఈ సీజన్‌లో కోటిన్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, దేశంలో ఇదో రికార్డని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.30 వేల కోట్లు అవసరమని అంచనా వేశామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. 32 జిల్లాల్లో 7,572 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 3,309 రైస్‌మిల్లులు సేకరణలో భాగస్వాములవుతాయని పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, ఏ మాత్రం తేడా వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో 10 కోట్లతో సీవోఈ!

### తుమ్మల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం.. సహజ, సేంద్రియ వ్యవసాయానికి ఊతం


హైదరాబాద్, నవంబరు 5 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సహజ, సేంద్రియ వ్యవసాయానికి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)' ఏర్పాటుకు రూ.10 కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తికి ఆమోదం తెలిపింది. ఈ విషయంపై తుమ్మల గత నెలలో కేంద్రానికి లేఖ రాశారు. దీనికి కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందిస్తూ.. ఎంఐడీహెచ్ పథకంలో సహజ, సేంద్రియ వ్యవసాయానికి సీవోఈలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి భద్రాద్రి కొత్తగూడెంలో సీవోఈ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉద్యాన పంటల రైతులకు శిక్షణ, సహకారం అందుతుందన్నారు. అలాగే పామాయిల్ సాగులో జాతీయస్థాయి లక్ష్య సాధనలో రాష్ట్ర ప్రభుత్వం కృషిని చౌహాన్ అభినందించారు. తుమ్మల విజ్ఞప్తి మేరకు కేంద్ర అధికారుల బృందం త్వరలో తెలంగాణలో పర్యటించి, రాష్ట్ర ప్రభుత్వం, పామాయిల్ రైతులతో సంప్రదింపులు జరుపుతుందన్నారు. తుమ్మల ప్రతిపాదనల మేరకు పామాయిల్ గెలల ధర పెరుగుదలకు ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతానికి పెంచామని చౌహాన్ తెలిపారు. కాగా, ఈ నిర్ణయంతో పామాయిల్ గెలల ప్రస్తుత ధర 19,144కు చేరిందని తుమ్మల పేర్కొన్నారు. రూ.20 వేలు కూడా దాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ ధర రూ.1,25,000 తగ్గకుండా ఉండేందుకు దిగుమతి సుంకాన్ని పెంచుతూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. పెరిగిన ధరలతో రాష్ట్రంలో చాలామంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందన్నారు.

## రాహుల్..
## 6 గ్యారెంటీల అమలు ఏమైంది?

### తెలంగాణ మోడల్‌పై మహారాష్ట్రలో ప్రకటనలా?: సంజయ్

సిరిసిల్ల, నవంబరు 5 : 'కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. రాహుల్ గాంధీకి ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా..?' అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పిన తర్వాతే రాహుల్ తెలంగాణకు రావాలని అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు సంజయ్ శంకుస్థాపన చేశారు. రుద్రంగి, కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామల్లోని ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలతో కర్ణాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్.. మహారాష్ట్రలోనూ దొంగ హామీలు, అబద్ధాలతో ఓట్లు దండుకోవాలని చూస్తోందని విమర్శించారు. తెలంగాణలో గ్యారెంటీలను అమలు చేస్తున్నట్లు, ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటూ మహారాష్ట్రలోని పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. గతంలో కేసీఆర్ ఇలాగే తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర, పంజాబ్‌లో పంచారని.. కాంగ్రెస్ నేతలు ఆయన్ను మించిపోయారని మండిపడ్డారు. ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతూ మహారాష్ట్ర ఎన్నికలకు తెలంగాణ పైసలను వాడుకుంటారా..? అని విమర్శించారు. బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరిగే అవకాశం ఉందని పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బోలాసింగ్ తెలిపారు. పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం జనవరి వరకు కొనసాగుతుందని చెప్పారు.

## సగం భూములు బాంబులు వేసి, భయపెట్టి లాక్కున్నవే: పవన్ కల్యాణ్



కొనుగోలు చేసిన భూములు 1,384 ఎకరాలు అని వెల్లడించారు. 1,083 ఎకరాలు పట్టాభూములు అని,అందులో సగం భూములు బాంబులు వేసి, భయపెట్టి లాక్కున్నవేనని తెలిపారు. మాచవరం, దాచేపల్లి మండలాల్లో భూ సొంతదారుల పిల్లలను చదివిస్తామని, ఉద్యోగాలు ఇస్తామని వైసీపీ నేతలు నమ్మబలికి భూములు రాయించుకున్నారని వివరించారు. సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు రావని తెలుసుకుని, క్యాప్టివ్ పవర్ కంపెనీ అని చెప్పారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. 2009లో 30 సంవత్సరాల లీజుకు తీసుకున్నారని, అధికారంలోకి వచ్చాక ఆ లీజును 50 ఏళ్లకు మార్చేశారని తెలిపారు. ప్రజల ఆస్తులు దోచేసి... ఆస్తుల పంపకాల కోసం అన్నాచెల్లెళ్లు గొడవలు పడుతున్నారని, వైసీపీ నేతల దోపిడీలు బయటికి లాగుతామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం దీనిపై కచ్చితంగా చర్చిస్తుందని, అనుమతులు లేని ఈ పవర్ ప్రాజెక్టును, సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని చెప్పారు.



## తొర్రూర్ లో ఘనంగా నాగులచవితి వేడుకలు

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ నవంబర్ – 5

వైభవపీతంగా నాగ చతుర్థి వేడుకలు తొర్రూరు పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ పంచముఖ నాగేంద్ర స్వామి వారి దేవాలయంలో మంగళవారం రోజున నాగుల చవితి పర్వదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ పూజారి ఓలేటి గీతాచార్యులు మరియు ఓలేటి యాదగిరాచార్యులు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు పంచముఖ నాగేంద్ర స్వామి మూలవిరాట్టుకు గోక్షిరాభిషేకం పంచామృత అభిషేకం అష్టోత్తర పూజ మహా నివేదన మంత్రపుష్పం కార్యక్రమములను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి మొక్కులను తీర్చుకున్నారు భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది అనంతరం కల్లూరి నాగేంద్ర చారి కళావతి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించినారు మచ్చ సుధాకర్ తేరాల నారాయణ బిజ్జల అమరేందర్ నేతృత్వంలో ప్రసాద వితరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. అధ్యక్షులుగోపారపు నాగేశ్వరరావు. కల్లూరి నాగేంద్ర చారి దారనాగ శివప్రసాద్ చకిలేల నాగరాజు వనమాల నాగేశ్వరరావు మరియు తొర్రూరు పట్టణ వ్యాపారస్తులు భక్తులు పాల్గొన్నారు



## మధిర మున్సిపల్ కౌన్సిలర్ అప్పారావుని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లాది వాసు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 05,

మధిర మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు గారు ఈ మధ్యకాలంలో శాస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లాది వాసు మరియు19 డివిజన్ అధ్యక్షుడు బానోత్ రమణ ముంగి రాములు తదితరులు పాల్గొన్నారు

## కులగణన దేశంలోనే చారిత్రాత్మకం సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 5)



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు అందరి లక్ష్యం కావాలి-: రితీష్ రాథోడ్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 5

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మద్దతుదారుల గెలుపు అందరి లక్ష్యం కావాలని బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ అన్నారు. మంగళవారం సాయంత్రం జన్నారం పట్టణంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో 100 మంది సభ్యత్వం నిర్వహించిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపి మద్దతుతారులు గెలిచేలాఅందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ తహసిల్దార్ కి మెమోరాండం ఇచ్చిన పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

(జన సముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 5) తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు టా ప్ర రాష్ట్ర శాఖ ఆదేశానుసారము పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి తహసీల్దారు శ్రీ కోడెం కనకయ్య కి మెమోరాండం ఇవ్వనైనది అనంతరము ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మరియు గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ పెండింగులో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటిస్తూ రెండవ పిఆర్సి ని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరచాలని ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు అదేవిధంగా అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని పెన్షనర్ల కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరినారు ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేసి ఈ హెచ్ ఎస్ స్కీం అమలుపరుస్తూ గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000 రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య, గరిగ చంద్రయ్య,



సయ్యద్ మునీరుద్దీన్, బైరి ప్రకాష్, రాయి కంటికి రామకృష్ణయ్య, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, గౌరవాధ్యక్షులు శీలం మల్లేష్ ,గౌరిశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి ,దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, గాజ గంగయ్య, అబ్దుల్ రహీం ,తాళ్ల రామ కిష్టం, మరియు మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని చేతి వృత్తుల వారికి వరం లాంటి విశ్వకర్మ యోజన

**విశ్వకర్మ యోజన పథకం జమ్మికుంట లో విజయవంతంగా కొనసాగుతుంది**

**పథకం అమలులో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో జమ్మికుంట ఉండడం సంతోషకరం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 5) దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ టెక్నాలజీ సెంటర్ బోనగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. జమ్మికుంట కేంద్రంగా సుమారు 5000 మందికి వివిధ రకాల వృత్తులకు సంబంధించి ట్రైనింగ్ అందించి విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న శ్రీ టెక్నాలజీ సెంటర్ నిర్వాహకులు శ్రీధర్ ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం బిజెపి మోడీ ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైనీలకు రోజువారిరూ .500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జమ్మికుంట ప్రాంత ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకొని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు విశ్వకర్మ యోజన కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటికాల స్వరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజు, రావుల శ్రీనివాస్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, పొన్నగంటి రవి, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



## దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని - రఘునాథ్ యాదవ్

శేరిలింగంపల్లి,నవంబర్ 5జనసముద్రం న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం దివ్యాంగుల పట్టణ సమాఖ్య సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులో తక్కువ కాదని, అందరితో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి, దివ్యాంగుల భవనం ఏర్పాటు విషయంలో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి భవనం ఏర్పాటు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్, విజయ్ కుమార్, వెంకటేష్, ఊర్మిళ, సాయిబాబా కుతుబ్ రషీద్ నాగమణి మల్లికార్జున్ బాపూజీ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రెండవసారి సిపిఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాలోతు వినోద్ నాయక్

దామరచర్ల మండలం.నవంబర్ 5.(జనసముద్రం న్యూస్):మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల ఎనిమిదవ మహాసభ ఎర్రనాయక్,భైరం దయానంద్,కాజా మొహిద్దిన్ అధ్యక్షతన నిర్వహించారు,ఇట్టి సమావేశంలో అన్ని గ్రామాల నుండి సుమారు 100 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొని ఇట్టి మహాసభలో విద్యావంతులు,యువకుడు,ప్రజా సమస్యలను అధికారులను దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు చొరవ తీసుకొని పనిచేస్తారని రెండవసారి కామ్రేడ్ మాలోతూ వినోద్ నాయక్ ను ఎనిమిదవ మహాసభ ఏకగ్రీవంగా పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు,వీరితోపాటు 15 మంది మండల కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు,ఇట్టి సందర్భంగా మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ మండలంలో 35 గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలను పరిష్కారం అయ్యే అంత వరకు రాజిలేని పోరాటాలు చేస్తానని మండలంలోని అన్ని గ్రామాలలో శాఖలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం,అభివృద్ధి కోసం నిరంతరం సమరశీల పోరాటాలు చేస్తానని వారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపా నాయక్, కోటిరెడ్డి, ఎర్ర నాయక్,భైరం దయానంద్,ఖాజా మొహిద్దిన్, సుభాని, విజయ్ ,శ్రీను, వెంకటయ్య, వెంకటరెడ్డి, మట్టయ్య, దుర్గయ్య, శాంతమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ

హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ



హుజూర్నగర్ నియోజకవర్గ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన ఒగ్గు విశాఖ ను మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ తెలిపారు అనంతరం ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఏ బి సి డి లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన మరుక్షణమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ను స్వాగతిస్తూ అన్ని ఉద్యోగనియానిమకారల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు నూతనంగా ఎన్నికైన ఎంజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ రాష్ట్ర నాయకులు మోలుగూరిగోపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పడిశాల రఘుకి ఎస్సీ వర్గీకరణ అమలు పరచడమే ఎంజేఎఫ్ లక్ష్యమని ఈ నేపథ్యంలో ఏ బి సి డి లు వర్గీకరణ కోసం మాదిగ జర్నలిస్టులు అంత ఐక్యతగా ఉండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ జిల్లా గౌరవ సలహాదారులు బంక వెంకటరత్నం బరిగెల వీరయ్య మాదిగ జర్నలిస్టులు చిలక సైదులు రవి నిమ్మాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబోయే కులగణన పై అవగాహన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన ప్రజల మనిషి రాజన్న

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబోయే కులగణన పై అవగాహన సమావేశం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ..స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అందరి ఏకాభిప్రాయం మేరకు చర్యలు చేపట్టాలన్నారు వార్డుల వారిగా సంబంధిత అధికారులతో ఇన్చార్జిలతో కలిసి పనిచేయాలన్నారు పలు అంశాలపై సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల నేపథ్యం, న్యాయస్థానాలు లేవనెత్తిన పలు అంశాలపై పట్టణ ప్రజలకు అందరికీ క్లుప్తంగా వివరించి సమాచారం ఇవ్వాలని అన్నారు. కులగణన పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి కుటుంబ సభ్యుల పరంగా ప్రాతిపదికన ఏర్పాటు చేసి సమాచారం సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ కోరగాని లింగస్వామి,పందుల రాజేష్,బొంగు జంగయ్య, అన్ను బాయ్, చింతల వెంకట్ రెడ్డి,రఫీ, రావుల స్వామి,పిల్లల మరి శ్రీనివాస్, కేతరాజు అచ్చయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## నాగుల చవితి రోజు

## సర్పాలను పూజిస్తే సర్వ దోషాలు తొలగిపోతాయి

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6 ( నియోజకవర్గం ఆర్సి హుజూర్నగర్ అలవాల రవికుమార్నాగుల చవితి నాడు సర్పాలను పూజిస్తే సర్వరోగాలు వైవాహిక దాంపత్య దోషాలు గర్భదోషాలు తొలిగి ఆరోగ్యవంతులవుతారని భక్తులు విశ్వాసంతో పూజిస్తారు. కుజ దోషం, కాలసర్ప దోషానికి అధిదేవత సుబ్రహ్మణ్య స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజ చేస్తే కళత్ర దోషాలు తొలగుతాయని శాస్త్రాలు సూచిస్తున్నాయి. ప్రజలు పాలు, కుంకుమ, పసుపు, విభూతి, బెల్లం మరియు నల్ల నువ్వుల మిశ్రమంతో చేసిన తీపి పదార్థాలతో పూజ చేసినారు



## రాష్ట్ర స్థాయి క్రీడలకు గంగారం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఈ నెల 29.30 తేదీలలో ఏటురునగరంలో జరిగిన వరంగల్.కరీంనగర్.ఉమ్మడి జిల్లా ఆశ్రమ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడలలో గంగారం ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినిలు వివిధ క్రీడలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తీ కాంతారావు .డిప్యూటీ వార్డెన్ సువర్ణపాక పాపారావు .పిడి రేగా రమేష్ తెలిపారు.వివిధ క్రీడలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలు. 1.జే.ఐశ్వర్య 2. ఎమ్.లక్ష్మీప్రియా 3.ఈ.శ్రావణి 4. వి.సుమలత5.ఇ.నిఖిత 6. డి.సంజేశ్వరి లను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఎస్.యాకలక్ష్మీ ఎమ్.రమేష్ పి. ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఒగ్గు విశాఖ

జనసంద్రం న్యూస్ అక్టోబర్ 6 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి

ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖహుజూర్నగర్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ హుజూర్నగర్ నియోజకవర్గ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన ఒగ్గు విశాఖ ను మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ తెలిపారు అనంతరం ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఏ బి సి డి లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన మరుక్షణమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ను స్వాగతిస్తూ అన్ని ఉద్యోగనియానిమకారల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు నూతనంగా ఎన్నికైన ఎంజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ రాష్ట్ర నాయకులు మోలుగూరిగోపి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు పడిశాల రఘుకి ఎస్సీ వర్గీకరణ అమలు పరచడమే ఎంజేఎఫ్ లక్ష్యమని ఈ నేపథ్యంలో ఏ బి సి డి లు వర్గీకరణ కోసం మాదిగ జర్నలిస్టులు అంత ఐక్యతగా ఉండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ జిల్లా గౌరవ సలహాదారులు బంక వెంకటరత్నం బరిగెల వీరయ్య మాదిగ జర్నలిస్టులు చిలక సైదులు రవి నిమ్మాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## యాదాద్రి భువనగిరి జిల్లా..కేంద్రం...లో

## మీడియా సమావేశం నిర్వహించిన ఆలేరు

## మాజీ శాసనసభ్యుడు బూడిద భిక్షమయ్య గౌడ్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ః రేవంత్ రెడ్డి సర్కార్ దమనకాండ కొనసాగిస్తుంది ..బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు.. అసాంఘిక కార్యకలాపాలు రేవంత్ రెడ్డికి అలవాటే ..ఆయనలాగే అందరూ ఉంటారు అనుకోవడం పొరపాటు ..మొన్న కేటీఆర్ బావమరిది గృహప్రవేశం పార్టీ చేసుకుంటే కూడా రేవంత్ విష%శీ% చిమ్మాడు.నా సొంత ఊరిలో నిను వ్యవసాయ క్షేత్రంలో ఇల్లు నిర్మిస్తుంటే నా పైన కూడా పోలీసుల చేత నోటీస్ ఇప్పించాడు..పాలన చేతగాక పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యం చేస్తుండు..రైతుల ధాన్యం కొనేదిక్కులేదు.. పెంచుతామని పెన్షన్లకు దిక్కులేదు.. 6 గ్యారంటీలకు దిక్కులేదు పాదయాత్రలు అంటూ, మూసి సుందరీకరణ అంటూ రేవంత్ రెడ్డి ఫోజులిస్తున్నాడు .రాష్ట్రంలో రైతులు చచ్చిపోతుంటే రేవంత్ రెడ్డికి పట్టదు .రాష్ట్రానికి పట్టిన శని రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని విద్వ%శీ%సాలే..ఏ ఒక్కరు సంతోషంగా లేరు.. గురుకులాలు సర్వనాశనం అయ్యాయి .విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. అయినా కూడా రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్టు లేదు..ఇక జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అల్ప సంతోషి. ఏతుల మంత్రిగా ఆయన పెరు పడ్డాడు..అన్నదాతలు ఆగం అవుతుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్కడ పోయిండు.. జిల్లాలో పాలను పడకేసింది.. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జోలికొస్తే మాడి మసై పోతావ్..ఆలేరు మాజీ శాసనసభ్యుడు..బూడిద బిక్షమయ్య గౌడ్.. ఈ విలేకరుల సమావేశంలో మాజీ రైతు సమితి నాయకులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఓం ప్రకాష్,జిల్లా నాయకులుకుతాడి సురేష్లివాళ్లపు విజయ్,గాజుల నవీన్ గౌడ్, బాతుక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన రేట్లకు అనుగుణంగా భూములకు పరిహారం ఇవ్వాలి

### ఎంత ఇస్తారో క్లారిటీ లేకుండా గ్రామసభ నిర్వహిస్తే ఎలా అంటూ రైతుల ఆందోళన

### రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం

### గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 5:గౌరవెల్లి ప్రాజెక్టులో కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ప్రస్తుతం ఉన్న రేట్లకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని,పాత పద్ధతిలో నష్టపరిహారం ఇస్తే తాము తీవ్రంగా నష్టపోతామని బాధిత రైతులు మంగళవారం జరిగిన గ్రామ సభలో అధికారులను విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణ నోటిఫికేషన్ పై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కెనాల్ లో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు ఎంత ఇస్తారో చెప్పకుండా గ్రామ సభ నిర్వహించి సంతకాలు పెట్టమంటే ఎలా పెడతామంటూ మొదటగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం చేపట్టిన సర్వేకు అనుగుణంగా రైతులు సహకరించాలని,రైతులు సహకరిస్తే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.నవాబుపేట గ్రామ పరిధిలో కాలువల నిర్మాణం కోసం 44ఎకరాల భూమిని సర్వే చేశామని అధికారులు పేర్కొన్నారు.ప్రథమ దశలో గ్రామసభ ఏర్పాటు చేసి ఎవరైతే రైతులు భూములు కోల్పోతున్నారో వారి పేర్లను చదువుతూ ఆయా సర్వే నెంబర్లలో ఎవరి భూమి ఎంత పోతుందో,పోయిన భూముల్లో రైతులకు సంబంధించిన బావులు, చెట్లు,షెడ్లతోపాటు పేర్లు తప్పుగా నమోదు అయిన వారివి సరిచేసి రాసుకున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ కిరణ్ ప్రకాష్ తెలిపారు.గ్రామ సభలో కేవలం రైతుల నుండి అభిప్రాయాలు,తప్పుగా నమోదైన వివరాలు మాత్రమే సేకరించి సరి చేశామని,మరోసారి పూర్తిస్థాయిలో సర్వే చేస్తామని చెప్పారు.కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే రాతపూర్వకంగా రాసిస్తే పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, స్పెషల్ డిటి నిఖిల రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి నల్ల నీరు అందించడమే అమృత్ పథకం లక్ష్యం.

## - కేంద్రమంత్రి బండి సంజయ్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్)

ప్రతి ఇంటికి నల్లానీరు అందించడమే అమృత్ పథకం లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ నగర పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 145.50 కోట్లతో చేపడుతున్న తాగునీటి పథకానికి మాజీమంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై.సునీల్ రావు, తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,మాజీ ఎం పీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి. అక్బర్, నాయకులు చంద్రయ్య,కొలిచిలిమ మల్లేష్,రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొనటం జరిగింది.



## వెంకటేశ్వర స్వామి దేవాలయ వైస్ చైర్మన్ గా కాకి అమృత.

జనసముద్రం: ప్రతినిధి పి శ్రీనివాస్.

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఎస్సీ మహిళ కాకి అమృత %ఔ% అంజయ్య శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వైస్ చైర్మన్ గా. ఎన్నిక కాబడిన సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్. ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా. మాట్లాడుతూ .హిందూ సమాజం మార్పును కోరుకుంటుంది అనడానికి ఈ సంఘటననే నిదర్శనం ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఈ మార్పు నే కోరుకుంటుందని కులాంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని, హిందువులంతా సంఘటితంగా సమన్వయంతో మెలగాలని, హిందూ సమాజ పునాదులలో దళితుల యొక్క భాగస్వామ్యం ఉందని సమాజమంతా కూడా రాంపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హిందూ సమాజ కార్యక్రమాలలో దళితులను భాగస్వామ్యం చేయవలసిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఒక దళిత మహిళలకు ఈ సామాజిక గౌరవం అందించిన రాంపూర్ గ్రామ ప్రజలకు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాసచారి, కాకి కృష్ణ,ఆలయ పూజారి నర్సింహా అయ్యగారు. తలకొండపల్లి మండల అధ్యక్షులు చెన్నం శెట్టి పవన్, మీడియా కన్వీనర్ శ్రీశైలం,, ఎంగి,రాజు మహేష్, రాజు దేవేందర్, వెంకటయ్య కాకి శివ, మీసాల పర్వతాలు, ప్రవీణ్, గ్రామ పెద్దలు తదితరులు. పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో బీభస్తం సుస్టిస్తున్న వానరాలు

దామరచర్ల మండలం.నవంబర్ 5.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయం ముందు కాలనీలో కోతులు గుంపులుగా విహరించి బిభస్తం సూస్టించాయి,కోతుల బిభస్తంతో కాలనీ వాసులు భయబ్రాంతులకు గురయ్యారు,కోతుల గుంపు ఒక్కసారిగా ఇంట్లోకి చొరబడి ఆహార పదార్దాలు తీసుకుళ్ళున్నాయని బెదిరించటానికి ప్రయత్నిస్తే దాడులు చేస్తున్నాయని గ్రామ తాజా మాజీ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి కోతులను బందించి అడవిలో వొదిలిపెట్టి కోతుల నుంచి విముక్తి కల్పించాలని కాలనీ గ్రామస్తులు కోరారు.



## అండర్ గ్రౌండ్ పాసింగ్ బ్రిడ్జ్

## నిర్మించాలని వినతిపత్రం అందచేసిన నాయకులు

దామరచర్ల మండలం.నవంబర్ 5.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలో ఉన్నటువంటి నరసాపురం ఎక్స్ రోడ్డులో గల రైల్వే గేట్ ను ముసివేయడంతో అండర్ గ్రౌండ్ పాసింగ్ బ్రిడ్జ్ ను నిర్మించాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి కి మరియు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి మండల నాయకులు వినతిపత్రం అందచేశారు,అనంతరం స్థానిక నాయకులు మాట్లాడుతూ రైల్వే గేట్ ముసివేయడంతో రాజగట్టు,నరసాపురం,శాంతినగర్,కపుర్ తండా వెళ్లే ప్రజలు,రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఇట్టి విషయాన్ని పార్లమెంట్ సభ్యులు మరియు శాసనసభ్యులుకి వివరించగ సానుకూలంగా స్పందించి తక్షణమే అండర్ పాసింగ్ బ్రిడ్జ్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు,మాజీ సర్పంచ్ బంటు కిరణ్,మాజీ సర్పంచ్ భైరం నరసయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్,నాయకులు కందుల శ్యాంసుందర్ రెడ్డి,కందుల నరసింహ రెడ్డి,గజ్జల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకార కుటుంబాల్లో

## సిరులు కురవడమే ప్రభుత్వ లక్ష్యం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.05)జనసముద్రం న్యూస్ రామన్నపేట మండలం పెద్ద తుమ్మలగూడెం ( ఇంద్రపాల నగరం )లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెరువులో చాప పిల్లలని వదిలిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,భువనగిరి శాసనసభ్యులు కుంభం అ నిల్ కుమార్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ హను మంతరావు, డిసిపి రాజేష్ చంద్ర.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులే జీవనా ధా రంగా బతుకుతున్నటువంటి మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు పండాలని, మత్స్యకారులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మ కంగా తీసుకుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా మత్స్యశాఖ అధికారులు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 68వ ఎస్.జి.ఎఫ్.ఐ.ఉషు రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటిన తహ్నియత్ అతియా, సాయినిఖిత,అజీజ్ నవాజ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 5

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో నవంబర్ 2 నుండి నాలుగు వరకూ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన 68వ ఎస్.జి.ఎఫ్.ఐ. రాష్ట్రస్థాయి ఉషు చాంపియన్ షిప్ పోటీలలో ఉషు కరాటే సిస్టర్స్ అకాడమీ మహబూబాబాద్ నుండి అండర్ 19-60 కేజీల విభాగంలో కే.సాయి నిఖిత స్వర్ణ పతకంతో సత్తా చాటగా, 56 కేజీల విభాగం అండర్ 17 లో షేక్ తహ్నియత్ అతియా, అండర్ 19 లో ఎంఏ అజీజ్ నవాజ్ వెండి పతకాలతో దూసుకుపోయారు. విజేతలకు వరంగల్ జిల్లా ఇంచార్జ్ ప్రశాంత్ సార్ ,రాష్ట్ర ఉషు సెక్రటరీ అబ్దుల్ ఉమర్ సార్ ,వరంగల్ జిల్లా ఉషు సెక్రటరీ ఎండీ యాకుబ్ సార్ పతకాలు అందించి అభినందించి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలో బాలికలు అయ్యి ఉండి ఎంతో మంది బాల బాలికలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపోందిస్తూ శిక్షణ ఇస్తున్న ఉషు కరాటే సిస్టర్స్ అకాడమీ మాస్టర్స్ నేషనల్ ప్లేయర్స్ అయేషా తస్నీమ్,సోహ తబస్సుం సేవలను గుర్తించి వారిని అభినందించారు.



## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభా స్థలం ఏర్పాట్లను పరిశీలించిన ఎంపి,ఎమ్మెల్యేలు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభా స్థలం ఏర్పాట్లను పరిశీలించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,డీసీపీ రాజేష్ చంద్ర.ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోనున్నారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వలిగొండ మండలం సంగెం గ్రామంలో మూసి వంతెన వద్ద మూసి పునర్జీవం పై రైతులతో మాట్లాడి సమావేశం కానున్న స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై ఎమ్మెల్యేలపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.

### - మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్ నాయక్



దామరచర్ల మండలం.నవంబర్ 5.(జనసముద్రం న్యూస్):

మిర్యాలగూడ బీసీ సభలో ముఖ్యమంత్రిపై మరియు ఎమ్మెల్యేలపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్ నాయక్ అన్నారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మంత్రి పదవి కోసం నీచమైన రాజకీయాలు చేస్తున్నారని గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపు కోసం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గడప తొక్కిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు,ఇష్టం వొచ్చినట్లు మాట్లాడుతూ బీసీ కార్డు వాడి రాజకీయ లబ్ది పొంది మంత్రి పదవి పొందాలని కుట్ర పన్నుతున్నారని సొంత పార్టీ నేతల మీద తనని గెలిపించిన నాయకుల మీద చేసిన అనుచిత వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టి పి యు ఎస్ నిరసన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 5మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష చేపట్టారు, అనంతరం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈసందర్భంగా తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నాయకులుటీఫ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న డి ఎ బకాయిలు, పెండింగ్ బిల్లులు, , పి ఆర్ సి అమలు చేస్తామని ప్రకటించిన నేటికి అమలు కాలేదని, 317 జీవో బాధితులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవనీ, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్ళే విధంగా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్నీ కోరారు.గత కొన్ని పాఠశాల స్థాయి నుండి నిరసనలు చేస్తున్న ప్రభుత్వం చలించలేదని,రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని తెలిపారు, అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ కి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు వొమ సంతోష్, అమరగొండ మహేందర్, మండల రాజు, మేరుగు రమేష్, గుజరాతి శివకుమార్, వెంకటేశ్వర్లు, తెమడ హరిబాబు, ఎనగాండ్ల నాగిరెడ్డి, జంపాల సోమయ్య పాల్గొన్నారు.

# పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం

### - దోపిడి రైత సమాజాన్ని నిర్మిద్దాం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల 8వ మహాసభ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి,అందెల జి జ్యోతి అధ్యక్షతన జరగగా మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి దోపిడీ రైత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని ఆయన పిలుపునిచ్చినారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన సిపిఎం నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు.సమస్యలు పరిష్కరించాలని దేశంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని,మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత,సమగ్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదనను వెలిబుచ్చారు.భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల యొక్క హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈవిదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు.జెమినీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు.ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం వైపు బిజెపి అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు,హత్యలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలకు భద్రత కరువైందన్నారు కొన్ని రాష్ట్రాలలో స్త్రీలపై హత్యలు అత్యాచారాలు దాడులు విపరీతంగా జరుగుతున్నాయన్నాయని ఆవేదన వెలిబుచ్చారు,మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని 10 సంవత్సరాల బిజెపి పాలల్లో నిరుద్యోగం పెరిగిందని,డీజిల్ పెట్రోలు,నిత్యవసర వస్తువులు ధరలు పెరిగియాని ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళల రక్షణ కోసం,నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం,పెరిగిన ధరలను అరికట్టాలని ప్రజలందరూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొనాలని జహంగీర్ పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేసినారు.రైతు రుణమాఫీ అందరికీ చేయాలని,రైతు భరోసా వెంటనే రెండు పంటలకు సంబంధించినది అందించాలని,లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరినారు.మండలంలో పరిశ్రమల కాలుష్యం,క్రషర్ మిల్లుల కాలుష్యం,మూసీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాల కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ జిల్లా మూడో మహాసభల సన్నాక సమావేశం ఈనెల తొమ్మిదవ తేదీన చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేసినారు.మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.ఇంకా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పాల్గొని మాట్లాడగా మహాసభల ప్రారంభానికి ముందు సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి ఎగరవేయగా, ఈ మధ్యకాలంలో అమరులైన సీతారాం ఏచూరితో పాటు మిగతా అమరవీరులకు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా, మండల అభివృద్ధిపై వివిధ సమస్యలపై మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి తీర్మానాలు ప్రవేశపెట్టినారు.ఈ మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్య దర్శులు గంటపాక శివ,ఈర్లపల్లి ముత్యాలు,మండల నాయకులు ముద్దం సత్తయ్య, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి,సిలువేరు లాలయ్య,కోట రమేష్,కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్,గంగాదేవి సాయినాథ్, నోముల కృష్ణారెడ్డి, పగిళ్ల రేణుక,ప్రసాదం రామేశ్వరి, గుర్రం కలమ్మ, అమృత, పుష్పలత, వారాల మల్లారెడ్డి, వాకిటి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 5

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచెర్ల, రాంపూర్, దంతాలపల్లి, పెద్దముప్పారం,పెద్ద వంగర, లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పెద్ద వంగర అంగన్వాడీ కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని, సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, రైస్ మిల్లర్లు సహకరించాలని, జిల్లా వ్యాప్తంగా (226) కేంద్రాలు కొనసాగుతున్నాయని, పెద్దవంగర అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్, మ్యామ్, పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు,



ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, సెంటర్ నిర్వాహకులు సంబంధిత తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు,




## కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట్ మండలం, నవంబర్ 05 మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట్ మండలంలోని పుల్ల స్వామికి చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి.ఈ దాడిలో 12 గోర్లు మృతి చెందడంతో సుమారు 70 వెయిల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరమర్శించారు.



## ఘనంగా కోహ్లీ జన్మదిన వేడుకలు

జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్. టీమిండియా కెప్టెన్, పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ 36వ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కోహ్లీ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. తమ అభిమాన క్రికెట్ విరాట్ కోహ్లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో కలీం, ప్రవీణ్, అరుణ్, రంజిత్, మహేష్, రాఘవేందర్ తదితరులున్నారు.




## మూసి కాలుష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం వలిగొండ మండలంలోని సంగెం బీమా లింగం కత్వా వద్ద ఈనెల 8న సీఎం రేవంత్ రెడ్డి మూసి పునర్జీవ చైతన్య పాదయాత్ర చేసేందుకు రానున్నారు.ఈ సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు.8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజున రేవంత్ రెడ్డితో పాదయాత్ర మొదలు పెట్టనున్నారని తెలిపారు.రైతులు,కులవృత్తుల వారితో మూసి కాలుష్యంపై జనం పడుతున్న ఇబ్బందులను సీఎం తెలుసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,తంగళ్ళపల్లి రవికుమార్,గోలి పింగల్ రెడ్డి,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,వరిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.





### మద్దిరేవుల సచివాలయంలో గ్రామసభ

### రీ సర్వేలో భూ సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించిన తాసిల్దార్

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 5

లక్కిరెడ్డి పల్లి మండలం మద్దిరెవుల గ్రామంలోని కాకుళారం, బూడిది గుంటపల్లి, గోపాలపురం, జిఎంఆర్ కాలనీ, రెడ్డివారి పల్లి, రాచపల్లి,హరిజనవాడ,ఈడిగ పల్లె, మొదలగు గ్రామాల్లోని రైతుల కు తాసిల్దార్ అధ్యక్షతన భూ సమస్యలు ఉన్న వారి అర్జీల రూపంలో స్వీకరించారు తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి రీ సర్వేలో తప్పులను, జాయింట్ నెంబర్లను, మీ భూమి దగ్గరికి సర్వేర్లు వచ్చి కొలిసి మీ సమస్యలను తీరుస్తారని ఆయన తెలియజేసాడు మద్దిరేవుల గ్రామసభ నిర్వహిస్తున్నామని నిన్న రోజున అనగా సోమవారం దండోరా రూపంలో ప్రజలకు తెలియజేశామని గ్రామసభ ఈ రోజు తో పాటు బుధవారం 10 గంటల నుంచి 5 వరకు నిర్వహిస్తామని ఈరోజు అందుబాటులో లేనటువంటి ప్రజలు రేపు కూడా వచ్చి అర్జీలు సమర్పించవచ్చని ఆయన తెలియజేశాడు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ తాసిల్దార్ శ్రీనివాసులు ఆర్ ఐ రాజేష్ మండల సర్వేయర్ మదన్ మోహన్ రెడ్డి,గ్రామ సర్వేయర్లు వేణు, ఓం ప్రకాష్ రెడ్డి,మారుతి వినయ్,గౌరీ సచివాలయం సిబ్బంది ముమ్మిడి బాబుల్ రెడ్డి, కావలి ఆంజనేయులురైతులు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు గారిని సన్మానించి, జ్ఞాపికను అందజేసిన వ్యాయామ ఉపాధ్యాయులు

రాయచోటి–జనసముద్రం దినపత్రిక నవంబర్, 5

ఇటీవలే అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కేంద్రంగా జరిగిన అండర్ 17 రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల కబడ్డీ పోటీలు విజయవంతం కావడానికి తన వంతు గా వెన్నుదన్నుగా వుండి సహాయ సహకారాలు అందజేసిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారు చేసిన సహకారానికి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసినారు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ మొట్టమొదటిసారి రాయచోటిలో నిర్వహించిన కబడ్డీ పోటీలను విజయవంతం కావడానికి సహకరించిన ప్రసాద్ బాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో రాయచోటి ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తమ ఆశయం అని, రాబోవు రోజుల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలకు సహకారంతోపాటు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కూడా ఉంటాయని వారికి ప్రసాద్ బాబు తెలియజేసి వారిని అభినందించారు.



## పొలంపిలుస్తోంది కార్యక్రమం, సచివాలయంలో రైతులకు అవగాహన సదస్సు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 5



లక్కీరెడ్డిపల్లి డివిజన్ మరియు మండలం లో 5/11/2024వ తేదీన మద్దిరెవుల గ్రామం నందు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలంపిలుస్తోంది సమావేశం జరిగినది. ఇందులో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన, పశు సంవర్ధక, ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారురులు, పాల్గొని,రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికసమాచార పరిజ్ఞా నాన్ని దగ్గర చేయడం, క్షేత్ర సమస్యలకు తక్షణ పరిస్కరం సూసించడం తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా ఉండాలని ప్రోత్సాహించడం జరిగింది.. మామిడి లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, చీడపీ లీడలనివారనోపాయలు తెలియచేశారు ట్రాక్టర్లు, స్ప్రేయర్స్, తర్పాలిన్ సీట్స్, జింక్, జిప్సము పైప్స్ కావాలని రైతులు అడిగారు. ప్రకృతి వ్యవసాయం లో ఘనజీవామృతం, కషాయాల ప్రాముఖ్యత తెలియ చేశారు. 75% సబ్సిడీ తో జొన్న, మొక్కజొన్న విత్తనాలు పశువుల మేత కొరకు తీసు కోవలసిందిగా పశు సంవర్ధక శాఖ అధికారి చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ జయరాణి , ఏ ఈ ఓ ఎస్ అనూష,కేరోలిన్, గ్రామ వ్యవసాయ సహాయకులు లావణ్య ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితర అధికారులు, రైతులు పాల్గొన్నారు



## వాలీబాల్ పోటీలలో ప్రథమ ఆటగాడి గా ఎంపికైన కె. యువరాజ్ శేఖర్ కి అభినందనలు తెలిపిన పాఠశాల యాజమాన్యం

జనసముద్రంన్యూస్ ,నవంబర్ 5.

పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన కె. యువరాజ్ శేఖర్ స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. 1.11.2024 న ఎస్ జీఎఫ్ ఐ 68వ రాష్ట్ర స్థాయి యు -14 విభాగంలో వాలీబాల్ పోటీలు జడ్పీహెచ్ఎస్ నూతక్కి గ్రామంలో జరిగాయి. ఈ పోటీల్లో మండాది జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు చెందిన కె.యువరాజ్ శేఖర్ మెయిన్ టీం ఆటగాడు గా ఎంపికవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మండాది జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీటీ సార్ మరియు పాఠశాల సిబ్బంది కె.యువరాజ్ శేఖర్ కి అభినందనలు తెలియజేశారు.



## సుంకర ఎర్రయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

సుండుపల్లి – జనసముద్రం దినపత్రిక నవంబర్, 5

టి. సుండుపల్లి మండలం తొగురుపల్లెలో మంగళవారం రోజు సుంకర ఎర్రయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వగ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు



## కార్తీక మంగళవారం సందర్భంగా పడాల చిట్టిరెడ్డి శ్రీమతి సుబ్బయమ్మ దంపతులు చేతులు మీదుగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:05తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..11వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక సోమవారం సందర్భంగా పడాల చిట్టిరెడ్డి శ్రీమతి సుబ్బయ్యమ్మ దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరియు చిట్టిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి) మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు..



## నెహ్రూ నగర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించిన వైద్య సిబ్బంది

లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంన్యూస్ నవంబర్ 5

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరాల గ్రామం నెహ్రూ నగర్ లో గత పది రోజుల నుంచి ప్రతి ఇంటిలో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు ప్రబలి గ్రామవాసుల ఆరోగ్యాలు క్షీణించిన విషయం తెలుసుకుని దేవలంపల్లి వైద్య సిబ్బంది సిజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించడం కాకుండా బి పి షుగర్ టెస్ట్ లు చేయడం జరిగింది దేవలంపల్లి పిహెచ్సి సీఈఓ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలందరూ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటిని ఎక్కువకాలం నిలువ చేయరాదని, ఇంటి చుట్టూ గుంతలు కాలువలు ఉంటే పుడుచుకోవాలని, దోమతెరలు, ఉపయోగించాలని వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని ఆమె తెలియజేయడమే కాకుండా ప్రజలందరికీ బీపీ షుగర్ టెస్ట్ చేసి మందులు ఇవ్వడం కూడా జరిగినది ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈవో దేవదానం, ఏఎన్ఎం విజయ కుమారి, ఆశా కళావతి, అంగన్వాడి వర్కర్, లక్ష్మీదేవి అంగన్వాడి ఆయా రామలక్ష్మిపాల్గొన్నారు

## రైల్వే కోడూరులో విద్యుత్ అదాలత్ నేడు జరుగును

**- విద్యుత్తు వినియోగదారు లు, మీ సమస్యలని అర్జీ రూపంలో తెలిపిన యెడల వాటిని పరిష్కరించబడును.**

**- రిటైర్డ్ జడ్జి సమక్షంలో..!! ఎన్నో ఏండ్లు నుంచి ఇబ్బంది పడుతున్న రైతులు కు సమస్యల పరిష్కారం జరుగును.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 5 జన సముద్రం న్యూస్



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని రైల్వేకోడూరు పట్టణమునందు సబ్ స్టేషన్ లో, నేడు 06/11/24 తేదీ బుధవారం ఉదయం11. 30గం,, నుండి మధ్యాహ్నం1-30గం,, వరకు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో రాఘవ రాజు పురం నందు.. వి శ్రీనివాస రిటైర్డ్ జడ్జి, మరియు కే రామ్మోహన్ రావు, ఎస్ ఎల్ అంజనీ కుమార్ రావడం జరుగుతున్నది. మరియు చాలామంది అధికారులు రాజంపేట ఆపరేషన్ డివిజన్ పరిధిలోని కోడూరు టౌన్, కోడూరు రూరల్, చిట్టి వేలి ఓబులవారిపల్లి, పుల్లంపేట, పెనగలూరు, రాజంపేట టౌను, రాజంపేట రూరల్, ఒంటిమిట్ట, సిద్ధవటం సెక్షన్లు, సంబంధించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కు చెందిన అధికారులు మరియు సిబ్బంది ఈ అదాలత్ కు హాజరవుతున్నారు కావున రైతులు విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలు యొక్క పరిష్కారం కానీ వారు ఫిర్యాదు రూపంలో తెలిపిన వారికి సమస్యలు పరీక్షించబడును, కావున ప్రతి ఒక్కరు హాజరయ్యి మీ సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా డి ఈ ఈ భాస్కరరావు కోరుతు నారు. అంటూ విద్యుత్ శాఖ వారు తెలియజేయడమైనది..



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, నవంబర్ 5: నాగుల చవితి వేడుకలను విజయ పురిసౌత్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.భక్తులు వేకువ జాము నుంచే పుట్టల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్,డౌన్ మార్కెట్,సాగర్ క్యాంపు ప్రాంతాల్లో నాగేంద్ర స్వామి ఆలయాలు భక్తులతో సందడి గా మారాయి.ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అంబేద్కర్ సెంటర్ లోని నాగేంద్ర స్వామి ఆలయం ధర్మకర్త వెంకన్న ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## హోం మంత్రి ని కలిసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్ర గౌడ్

జనసముద్రం న్యూస్ నవంబర్ 05 ( పామిడి )

అనంతపురం జిల్లా నందు అలెగ్జాండర్ హోటల్ లో మంగళవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి హోదాలో మొదటి సారిగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్, హోంమంత్రి అనిత పుష్పగుచ్ఛం అందించి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో గుత్తి మండలం మాజీ ఎంపీపీ వీరభద్రయ్య, టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి ప్రభక్తులతో నాగుల చవితి వేడుకలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 05,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న పుట్టలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు, నాగుల చవితి పర్వదినోత్సవ వేడుకలు మంగళవారం ప్రజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రధాన వేడుకలలో ఒకటి అయిన నాగుల చవితి పురస్కరించుకొని రైతాంగ కుటుంబాలు సామూహికంగా పుట్టల వద్దకు వెళ్లి పాలు పోశారు. ప్రఖ్యాతిగాంచిన బయన గూడెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా పూజలు నిర్వహించి అన్న సమారాధన చేశారు. అదేవిధంగా వెంకయ్య పాలెం రోడ్డు లోని కంచి కామాక్షి పీఠం వద్ద, పులిరామన్నగూడెం రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్న సమారాధనలు నిర్వహించారు. కన్నాపురం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పుట్ట వద్ద అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించి ప్రసాదాలు సమర్పించారు.



## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా నాగుల చవితి మహోత్సవ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగర్ లో గల ఆనంద ఆశ్రమంలో నాగుల చవితి సందర్భంగా ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ నాగేంద్ర స్వామి వార్లకు పంచామృత అభిషేకాలు నాగేంద్ర స్వామి అష్టోత్తర శతనామావళి సోడశోభచార పూజలు విశేష పూజలు నిర్వహించి పండ్లు ఫలాలు మహా నైవేద్యములు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు తదనంతరం వచ్చిన భక్తులకు మణి బాబు శర్మ తీర్థప్రసాదాలు అందించారు కురిచేడు గ్రామ వాస్తవ్యులు గోపాలుని సుబ్బారావు లక్ష్మీపార్వతి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తగు ఏర్పాట్లు చేయడం జరిగింది



## .ఒప్పందాలు వెంటనే విడుదల చేయాలి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 05,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బయ్యన్నగూడెం పిహెచ్సి లో ఆందోళన చేస్తున్న ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఆశా వర్కర్స్ యూనియన్ తో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను, జీవో మరియు సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలి అని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం బయ్యనగూడెం పిహెచ్సి వద్ద ఆశా వర్కర్స్ ఈ మేరకు ధర్నా చేపట్టారు. గత ఫిబ్రవరి 9వ తేదీ అప్పటి ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు. అనేకమంది ఆశా వర్కర్స్ ను రిటైర్మెంట్ చేశారనీ 60 నుండి 62 సంవత్సరాలు వయసును పెంపుదల జీవో రాకపోవడంతో ఆశ వర్కర్లు ఆందోళనలను గురవుతున్నారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అందలేదనీ అన్నారు. వీరికి భీమా సౌకర్యం కూడా వర్తించలేదనీ, ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ లో పనిచేయని సెల్ ఫోన్లతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్త రికార్డులు ఏప్రిల్ ఒకటి నుంచి నిర్వహించాల్సి ఉండగా నేటి వరకు సప్లై చేయలేదనీ జీవోలను విడుదల కోసం నవంబర్ 18 జిల్లా కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డి విజయ, కే వెంకటలక్ష్మి, వై విజయ, కోమలి, ఎం గంగారత్నం, ఎం సంతోష, డి తులసి, అరుణ రాణి తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం06,నవంబర్,2024

# ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి సారించాలి



జనసముద్రం న్యూస్, నవంబర్ 05, కొయ్యలగూడెం మండల రిపోర్టర్,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బోడిగూడెం పంచాయతీ వద్ద రైతులకు సమావేశం నిర్వహించిన దృశ్యం, వర్జీనియా పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా అనేక పంటలు రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నాయి అని ఏవో చెన్నకేశవులు పేర్కొన్నారు. బోడిగూడెం పంచాయతీ వద్ద బుధవారం రైతులకు నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత వర్జీనియా సీజన్ లాభసాటిగా ఉండడంతో రైతులు ఒకేసారి కౌలు ధరలు పెంచారని, దానితో పాటే కూలీల జీతభత్యాలు కూడా పెరిగాయి అన్నారు. దీనివల్ల మున్ముందు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది అన్నారు. పొగాకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభసాటికి కలిగే విధంగా ఉండే పంటల వివరాలను ఆయన అవగాహన కల్పించారు. ఉద్యాన పంటలవైపు దృష్టి సారించాలి అని సూచించారు. అదేవిధంగా పశువ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్తలు ముందుస్తు చర్యలు పాడి అభివృద్ధి అంశాల గురించి పశువైద్యాధికారి బి.ఆర్ శ్రీనివాస్ వివరించారు.

# రాష్ట్ర హోం మంత్రి ని కలిసిన గుంతకల్లు ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ నవంబర్ 05 ( పామిడి )
అనంతపురం జిల్లా నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, మొదటిసారిగా వచ్చినందున ఈ సందర్భంగా వారిని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. టీటీడీ బోర్డు మెంబర్ గా ఎంపికైన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మరియు జిల్లా అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో వీధిలైట్ల సమస్య పరిష్కారం : కమీషనర్ వేణుబాబు



జనసముద్రం న్యూస్, నవంబర్ 5, మాచర్ల.
మాచర్ల పట్టణంలో గత కొంతకాలంగా పలు వార్డుల్లో మరియు చంద్రవంక బ్రిడ్జిపై వీధిలైట్లు వెలగక పట్టణ ప్రజలు రాత్రి సమయంలో పలు ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వేణుబాబు వెంటనే మాచర్ల పట్టణంలోని 31వార్డులలో, అదేవిధంగా చంద్రవంక బ్రిడ్జి పై వీధిలైట్లకు మరమ్మతులు చేయించి వెలిగేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాచర్ల పట్టణ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# రామాంజులమ్మ మృతదేహాన్ని సందర్శించిన టీడీపీ యువ నాయకులు "మౌర్య నితిన్ రెడ్డి"



రాయచోటి, జనసముద్రం న్యూస్ నవంబర్ 5
చిన్నమండెంమండలం,నడిగడ్డపల్లెకుచెందినఎం.రామాంజులమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమెను రాయచోటి పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు....దీంతోమంగళవారంరాష్ట్రరవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" మేనల్లుడు "మౌర్య నితిన్ రెడ్డి" మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# ఈనెల 24న మాచర్ల లో జరగనున్న యాదవుల కార్తీకమాస వన సమారాధన



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 5.
కార్తీక మాసం సందర్భంగా ఈనెల 24వ తేదీన యాదవుల కార్తీకమాస వన సమారాధన నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ నెల 24వ తేదీన జరిగే ఆత్మీయ సంబరాలకు యాదవ సోదర, సోదరీమణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రామనబోయిన కోటయ్య, జి. వెంకటేశ్వర్లు (లాయర్), రిటైర్డ్ డి ఈ రామకృష్ణారావు, నాగరాజు ,హరిబాబు, వీరాస్వామి, గుండాల శ్రీనివాసరావు, సింగం నాగేశ్వరరావు, సురేష్ ,సైదులు, మున్నా రాంబాబు, నాలీ రామయ్య మరియు పలువురు ఇతర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

# వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల సూచనలు..



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.05.
కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆర్ గంగాధర రావు ఆదేశాల ప్రకారం ఈరోజు గుడివాడ పట్టణంలో వాహనములకు సంబంధించిన పూర్తి రికార్డ్స్ పరిశీలించి, ట్రాఫిక్ గురించి తగు సూచనలు సలహాలు తెలియపరుస్తూ, ప్రతి వాహనదారుడు తన వాహనమును నడిపేటప్పుడు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, లైసెన్స్ కలిగి ఉండి, ఇన్సూరెన్స్ పొల్యూషన్ కూడా, కలిగి ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ, మైనర్స్ వాహనము నడపకూడదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, మోటార్ సైకిల్ పై ఇద్దరు కంటే ఎక్కువ ఎక్కరాదని, ట్రాఫిక్ పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ, సుఖవంతమైన ప్రయాణమును సాగించి మీ, మీ, గమ్య, స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు.

# రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పేద, నిరుపేదలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

జనసముద్రంన్యూస్, నవంబర్ 5, మాచర్ల.
మాచర్ల ప్రాంత నిరుద్యోగులకు సువర్ణ అవకాశం స్వామి వివేకానంద స్ఫూర్తితో శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో నిరుపేద, నిరుద్యోగ యువతీ, యువకు లకు ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...
కోర్సు పేరు : కంప్యూటర్ బేసిక్స్ శిక్షణ వ్యవధి: 30 రోజులు సమయం : ప్రతి రోజూ ఉ: 7:00 గం. నుండి 10:00గం. వరకు ప్రాంగణం : స్వామి వివేకానంద సేవాశ్రమం, శ్రీశైలం రోడ్డు, మాచర్ల.

**అర్హతలు :**
1. పదో తరగతి పాస్ / ఫెయిల్
2. వయస్సు 18 – 30 లోపు ఉండాలి
3. స్థానిక ప్రాంతం వారు అయి ఉండాలి
4. సంస్థ యొక్క నియమ నిబంధనలతో శిక్షణను ముగించాలి
5. క్రమశిక్షణతో నేర్చుకొని బాగుపడతాం అన్న వారు మాత్రమే రావాలి కావున ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నామని మాచర్ల శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. వివరాలకు...9440006813,9346162835 ఫోన్ నెంబర్ లలో సంప్రదించగలరని కోరారు.

# తమ డిమాండ్ల ను తక్షణమే పరిష్కరించాలని పిహెచ్ సి వైద్యాధికారులకు వినతిపత్రం అందజేసిన 104, 108 సిబ్బంది





జనసముద్రంన్యూస్, నవంబర్ 5, వెల్దుర్తి మండలం, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా.
తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వెల్దుర్తి మండలం 104 సిబ్బంది, వెల్దుర్తి మండలం ఉప్పలపాడు పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ బి. శ్రీరామ్ కి మరియు పీహెచ్ సి వైద్య అధికారిని డాక్టర్ బి. లక్ష్మి ప్రసన్న కి మరియు శిరిగిరి పాడు పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ షేక్.నిజాముద్దీన్ కి వినతిపత్రం అందచేశారు.
ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని, కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుంది అని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలము 50 వేల రూ.ల ఖర్చు తో నిర్వహించి ప్రజాధనం వృధా కాకుండా చూడాలి అని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జీవో 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలుచెయ్యాలిఅని,డి.యస్సిద్వారానియమితులయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు.
ఈ కార్యక్రమం లో 104 సిబ్బంది, డ్రైవర్ సయ్యద్, జిలాని బాబా,డేటా ఎంట్రీ ఆపరేటర్ దేగల ఏసుదానం పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



జనసముద్రం న్యూస్ భీమారం:
భీమారం మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల లో ఒకటైన భీమారం నుండి ఆరేపల్లి మద్దికల్ కొత్తపెల్లి మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారు కాగా కొత్త పెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నమొల్ల అశోక్ నిట్టూ రి సందీప్ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసి సమస్యను పూర్తిస్థాయిలో వివరించారు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనను కలిసిన నాయకులకు తప్పకుండా ఆర్టీసీ బస్సు మంజూరు చేసే విధంగా ఆర్టిసి అధికారులతో మాట్లాడి తొందరగా సమస్యను పరిష్కరించబోతున్నట్టుగా తెలిపారు ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి మోహన్ రెడ్డి భీమారం మాజీ సర్పంచ్ గద్దె రాంరెడ్డి వేల్పుల శ్రీనివాస్ చిలకని కనకయ్య కందుగుల రమేష్ ముంజం శ్రావణ్ నక్క సంపత్ దాసరి సంపత్ పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ ఎక్స్టెన్షన్ బ్లాక్ కు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు




కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 05
ప్రపంచవ్యాప్తంగా లైన్స్ క్లబ్ సేవలు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని బహుశా ఇలాంటి సంస్థ ప్రపంచంలోనే మరొకటి లేదని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు బాలనగర్ లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ ఎక్స్టెన్షన్ బ్లాక్ కు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం రోజు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు ఆపద సమయంలో ఉంటే తన ఆపన్న హస్తాన్ని ఇచ్చి లైన్స్ క్లబ్ ఆదుకుంటుందన్నారు ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆ జబ్బు రాకుండా చూసుకోవడం మంచి పరిణామం అని రమేష్ పేర్కొన్నారు లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లోకి సైతం వెళ్లాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పులి శివకుమార్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సంజీవ, బాలనగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, బాల నరసింహ, అనిల్, నరేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# కుల సంఘాలతో కులగణన సమీక్ష సమావేశానికి విచ్చేస్తున్న రాహుల్ గాంధీని స్వాగతం పలికిన మల్కాజ్గిరి ఇన్చార్జ్ మైనంపల్లి హనుమంతరావు పొత్నక్ ప్రమోద్ కుమార్




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న బోయిన్ పల్లిలో జరిగే గాంధీజీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో భేటీ మరియు అన్ని కుల సంఘాలతో కులగణన సమీక్ష సమావేశానికి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న తరుణంలో ప్రచార రథాలతో 500 కార్లతోర్యాలీతో బాణాసంచా డీజే పాటలతో భారీగా ర్యాలీతో బోయిన్పల్లి చౌరస్తాలో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్కాజిగిరి నియోజవర్గ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలోజన సమీకరణ సమన్వయ కర్త తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ స్వాగతం పెద్ద ఎత్తున కార్యకర్తలతో నాయకులతో బోయిన్పల్లి నుండి భారీ జన సమీకరణతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మాధవరెడ్డి



జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 5:(కోహెడ ప్రసాదరావు)
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా వట్టిపల్లి మాధవరెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంవత్సరమునకు ఒక మారు జరిగే ఈ సంఘం ఎన్నికలలో వట్టిపల్లి మాధవరెడ్డి అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా ఇట్టిరెడ్డి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గొట్టం తిరుపతిరెడ్డి, కోశాధికారిగా మెట్టు సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా వట్టిపెల్లి రాజిరెడ్డి లు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మెతుకు లింగారెడ్డి, బట్టు రవీందర్ రెడ్డి, మూల రాజిరెడ్డి, ఇట్టి రెడ్డి మహేందర్ రెడ్డి, ఇట్టి రెడ్డి తిరుపతి రెడ్డి, దాశెట్టి ఆశి రెడ్డి, కరెడ్ల బాపురెడ్డి, చిలుపూరి రాంరెడ్డి, ఇట్టి రెడ్డి బాల్ రెడ్డి లు ఎన్నికయ్యారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన మడగూడ స్కూల్ విద్యార్థులు




మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం
.మండలంలోని మడగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన ట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరవత్ రాములు వ్యాయామ ఉపాధ్యాయులు పిడి ఈసం నాగేశ్వర్ రావు తెలిపారు. గత నెల 29.30 తేదీలలో ఐటిడిఎ ఏటూరునగరంలో జరిగిన వరంగల్.కరీంనగర్.ఉమ్మడి జిల్లాల గిరిజన ఆశ్రమ పాఠశాలల జిల్లా స్థాయి పోటీల్లో మండలంలోని మడ గూడ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గెలుపొంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు ధనసరి రామ్మూర్తి. వెంకన్న. భద్రులాల్ .నౌసినాయక్. అజంతా. జెజ్జరి లక్ష్మి నర్సు. చుంచ రంజిత్ మొలకం లక్ష్మి నర్సు. ఆదినారాయణ వార్డెన్ సంతోష్. అభినందించారు. కాగా అండర్ 17 వాలీబాల్ లో జగదీష్. నాగచైతన్య. చక్రి. పదవ తరగతి .అండర్ 17ఖోఖోలో యమున. మార్థిక్ కుమార్. ఈసం వంశీకృష్ణ పదవ తరగతి . అండర్ 14,లో బంగారు రిషి. ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 5నుంచి 7వరకు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

# వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రత మరియు మెస్ చార్జీల 40% పెంపు



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్5:
వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రత మరియు మెస్ చార్జీలను 40% పెంచడానికి కృషి చేసిన బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసిన ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు హుస్నాబాద్ అదనంగా పెరిగిన చార్జీలతో 7,65,000 మంది విద్యార్థులకు మంచి భోజన వసతి మరియు వ్యక్తిగత పరిశుభ్రతకు సౌకర్యాల కల్పన వసతులకు భారీగా చార్జీలు పెంచడంతో హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వ వసతి గృహాల్లో చదివిపిస్తున్న తల్లిదండ్రులకు తమ పిల్లలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాగా చదవాలని కోరుకునేవారు. గతంలో వసతుల కల్పనలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎప్పుడు వారి తల్లిదండ్రులకు చెప్పలేదు విద్యార్థుల పట్ల గత ప్రభుత్వం వసతులు కల్పించడంలో విఫలమైంది. అందుకు భిన్నంగా ప్రజాపాలనే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి వసతి గృహాల్లో ఎటువంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన ఆహారం పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అందించాలని ఉద్దేశంతో పెద్ద మొత్తంలో విద్యార్థులకు చార్జీలను పెంచడం జరిగింది. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను,సౌకర్యాలను వినియోగించుకుని ప్రతి విద్యార్థి బాగా చదువుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని కోరుతున్నాను.

# అత్యవసర సమయంలో అగ్ని ప్రమాదాలు ఎలా అరికట్టాలో విద్యార్థులకు అవగాహన



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఫైర్ స్టేషన్ చొప్పదండి వారు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చొప్పదండి నందు ఎం.కిషన్ ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ఫైర్ సేఫ్టీ గురించి, అత్యవసర ఫైర్ సమయంలో ఎలా స్పందించాలి, ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ లను ఎలా వాడాలి, గ్యాస్ ఫైర్లను ఎలా అరికట్టాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిచే డెమో కార్యక్రమం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, స్కూల్ ప్రిన్సిపల్ మరియు టీచర్స్ పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం నవంబర్ 05 హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ కి చెందిన శ్రీమతి నీలిమ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ఎల్ఓసిద్వారామంజూరైన5,00,000/– ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సీఎంఆర్ఎఫ్ – ఎల్ ఓ సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని

1. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ కి



చెందిన శ్రీమతి నీలిమ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ ఓ సి ద్వారా మంజూరైన 5,00,000/–ఐదు లక్షల రూపాయలుగా మంజూరి అయినవి అని గాంధీ తెలియచేసారు.

ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్యచికిత్స కి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 5

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే ఉద్యోగుల సమస్యల గురించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు సాధించుకోవచ్చునని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ కార్యవర్గం ఎన్నికలు డిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన అనంతరం సమావేశంలో మాట్లాడుతూ 33 జిల్లాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో సామరస్య పూర్వకంగా ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ అభినందించారు. ముఖ్యమంత్రితోజరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మార్చి నెల వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి నెల వరకు ఉద్యోగులు ప్రభుత్వ పరిస్థితిని అర్థం చేసుకోవాలని తెలపడంతో



ఉద్యోగుల సమస్యలపై మార్చి నెల వరకు వేచి చూడాల్సి వచ్చిందని తెలిపారు.ఉద్యోగుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసేందుకు వేనకంజ వేసేది లేదన్నారు.

కార్యవర్గ ఎన్నికలలో జిల్లా అధ్యక్షునిగా మహ్మద్ రఫీక్,కార్యదర్శిగా కొప్పు ప్రసాద్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా వేల్పుల శ్రీనివాస్,కోశాధికారిగా రాజశేఖర్,ఉపాధ్యక్షులుగా డాక్టర్ జగదీశ్వర్ వేముల సురేష్ కృష్ణవేణి జాయింట్ సెక్రటరీగా సదానందం తిరుపతిరెడ్డి డాక్టర్ ప్రియదర్శిని ఆర్గనైజింగ్ సెక్రటరీగాసోములాల్,పబ్లిసిటీసెక్రటరీగారాజేంద్రప్రసాద్,ఆఫీస్ సెక్రటరీగా గణేష్,కల్చరల్ సెక్రటరీగా సంజీవ,స్పోర్ట్స్ అండ్ గేమ్ సెక్రటరీగా మున్వర్ బేగ్, ఎగ్జిక్యూటివ్కమిటీమెంబర్లుగా వీరన్న,శ్రీనివాస్, అప్సర్ భాష, జ్యోత్స్న ఎన్నిక కాబడ్డారు.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్యామ్,కోశాధికారి ఉపేందర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ పరమేశ్వర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు,హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్,ఎన్నికల అధికారులు వేలాద్రి రాకేష్ రెడ్డి,కిరణ్ మహబూబాబాద్ తహశీల్దార్ భగవాన్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి రాజేంద్రప్రసాద్,మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీనివాస్,రాష్ట్ర ఈసీ మేంబర్ చారి,కృష్ణార్జునరావ్లవరము, ఎల్లయ్య,రవీంద్రరావు ఇతర శాఖల గెజిటెడ్ అధికారులు,మహమ్మద్ రఫీ మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుతదితరులుఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 5

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు (పైదాకుల అశోక్ ) పిలుపు మేరకు.... (గంగారం మండలం అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు) ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటికాంగ్రెస్శ్రేణులుపాల్గొని విజయవంతం చెయ్యాలి.సామాజిక, ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికీ చేయూత అందించాలని ప్రభుత్వందృఢసంకల్పం తో ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్నసంక్షేమపథకాలను ప్రజల్లోకి చేరవేయాలి. జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల అధ్యక్షులు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు రేపటి నుండి జరబోయే సమగ్ర కుటుంబ సర్వే (కుల గణన ) కార్యక్రమంలో



మండల సీనియర్ నాయకులు , మాజీ సర్పంచులు , వార్డ్ మెంబర్లు, మాజీ చైర్మన్లు , సింగిల్ విండో డైరెక్టర్లు , గ్రామ కమిటీ అధ్యక్షులు , అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, యువజన నాయకులు , మహిళా నాయకురాళ్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ మీ గ్రామాలలో జరిగే సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు.

ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ రేపటి నుంచి ప్రారంభమయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో కాంగ్రెస్ శ్రేణులు తప్పకుండా పాల్గొని అధికారులతో సహాయక చర్యలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన అనేది ప్రజల స్థితిగతుల పై మెగా హెల్త్ చెకప్, సామాజిక ఆర్థిక, కుల సర్వేతో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అందించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్, 10 లక్షలు వరకు ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల కరెంట్ బిల్,ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వం విద్యార్థులకు డైట్ ఛార్జ్ లు పెంచిన విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ నాయకులను కోరారు.

## శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ను వెంటనే సీజ్ చేయాలి

### బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 5

మహబూబాబాద్ పట్టణ పరిధిలో సర్వీస్ ఛార్జ్ పేరుతో అధిక డబ్బులు వసూలు చేసి జిఎస్టి బిల్లు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న యజమాన్యం

ఆరోగ్యశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్న డాక్టర్ అర్జున్ రెడ్డి పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం కు సహకరిస్తున్న డిఎంహెచ్ఓ పేద ప్రజల రక్తాన్ని జలగలు లాగా పీల్చుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ లేనియెడల రాబోయే రోజులలో హాస్పిటల్ ఎదురుగా వేల మందితోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక




మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో గుండాల మురళీధర్ రెడ్డి ను మరియు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమా రాణి ను కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులు మరియు వాటి యాజమాన్యం చేసే మెడికల్ మాఫియా గురించి వినతి పత్రం అందజేసి ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్ అర్జున్ రెడ్డి మరియు యాజమాన్యం వారు పేద ప్రజల రక్తాన్ని పీల్చుకుని సొమ్ము చేసుకుంటున్నారు నర్సంపేటకు చెందిన ఎర్రబెల్లి సతీష్ కారు కిరాయి డ్రైవర్ గా మహబూబాబాద్ వస్తే అతనికి కడుపునొప్పి వస్తే శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ కు తీసుకు వెళ్తే డాక్టర్ అర్జున్ రెడ్డి వివిధ రకాల టెస్టుల పేరుతో సంబంధంలేని మందులు రాసి ఆరోగ్యశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక డబ్బులు వసూలు చేశారు ఆ డబ్బులు చెల్లించిన తర్వాత జిఎస్టి సంబంధించిన బిల్లు కావాలని అడుగుతే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అన్నారు జిఎస్టి బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు కూడా గండి పెడుతున్నారు అని అన్నారు శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ కు పార్కింగ్ సౌకర్యం ఉండదు మౌలిక సదుపాయాలు ఉండవు సరైన మిషనరీలు ఉండవు ఉండవు ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించరు అయినా సర్వీస్ ఛార్జీ ల పేరుతో అధిక డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఫీజుల పట్టిక కూడా హాస్పటల్లో కనిపించదు ఇటువంటి హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల వేల మందితోని హాస్పిటల్ ఎదురుగా ఆందోళనకార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం అధ్యక్షుడు నరేష్ నాయక్ మహబూబాబాద్ టౌన్ ప్రెసిడెంట్ హాతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు

## టౌన్ ఎస్ఐ సంధ్య గారి ఆధ్వర్యంలో గంజాయి పై అవగాహన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 05, గంజాయి తదితర మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య మేడం గారి ఆధ్వర్యంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యులకు రేపు అనగా బుధవారం 06-11-2024 ఉదయం 6:30 కు చెరువు కట్ట వద్ద నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి మిత్రులు అందరూ హాజరై విజయవంతం చేయగలరు.

మధిర స్విమ్మర్స్ అసోసియేషన్




## ఆదరణ సేవా ఫౌండేషన్ లో "స్ప్రెడ్ వింగ్స్ టీం" తరపున ఘనంగా జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 05, విరాటుడి జన్మదిన వేడుకలు...

విరిగిపోయిన పాలతో చేసిన పదార్థాలకి, నలిగిపోయిన మనసుతో చేసిన ఆలోచనలకి విలువ ఎక్కువ..

అలాగే తోడు లేని వారికి స్వచ్చమైన హృదయం గల వారికి విరాట్ అభిమానులు తోడుగా నిలిచారు, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన విరాట్ అభిమానులు.. మధిరలో ఆదరణ సేవా ఫౌండేషన్ లో స్ప్రెడ్ వింగ్స్ టీం తరపున ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి కేక్ కట్ చేసి వారందరికీ ప్రేమతో స్వయంగా అభిమానులు తయారు చేసినటువంటి పులిహోరను పంచడం జరిగింది. ఈ విధంగా అనాధల దగ్గర వికలాంగుల దగ్గర మా అభిమాని పుట్టినరోజు జరగడం ఎంతో సంతోషంగా ఉందని అభిమానులు చెప్పడం జరిగింది అలాగే అభిమానులు అనవసరమైన వాటికి ఖర్చు పెట్టకుండా లేనివారికి సహాయం చేయాలని విరాట్ అభిమానులు కోరారు ఈ కార్యక్రమంలో నిస్సి హారణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

జనసముద్రం న్యూస్, నవంబర్ 05,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం లోని అంకాలగూడెం గ్రామంలో పెన్నాడ.వెంకయ్య అను వ్యక్తి పింఛన్ డబ్బులతో మద్యం సేవిస్తున్నాడని భార్య మందలించడంతో భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయి సదరు వ్యక్తి కలుపు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని కొయ్యలగూడెం ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు



## పెండింగ్లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రంన్యూస్,నవంబర్05 మంగళవారం కేపిహెచ్బి డివిజన్ శిల్పా ఎవెన్యూ కాలనీలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పెండింగ్లో ఉన్న పనులను పరిశీలించారు..

ఈ సందర్భంగా అధికారులతో సత్వరమే పనులు పూర్తి చేయాలని కోరారు..ఇందులో ప్రధానంగా సేవరేజ్ పైప్ లైన్ మరియు రోడ్లు, స్ట్రీట్ లైట్లు సంబంధించి వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు..

ఈకార్యక్రమంలో..ఏ.ఈ.సాయిప్రసాద్,హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి .. వెంకటేష్, స్ట్రీట్ లైట్స్ పుల్లారావు, మరియు ప్రభాకర్ , అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు...

## రేపటి నుండి సర్వే ఇవి దగ్గర ఉంచుకోండి!

జనసముద్రం న్యూస్,నవంబర్ 05
చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా:

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే రేపటి నుండి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో 56 ప్రధాన 19 అనుబంధం కలిపి మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయి.ఆధార్ కార్డులు ,రైతులు అయితే అదనంగా ధరణి పసుపుస్తకాలు, రేషన్ కార్డు, ఇంటి పన్ను దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినపుడు సర్వే సులువుగా పూర్తవుతుంది. ఏ లాంటి ఫోటోలు తీయారు అని పాత్రలు తీసుకోరని గజగట్లపల్లి గ్రామ కార్యదర్శి సంతోష్ తెలిపారు.




## కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ .

### పలు సమస్యలపై వివరించి వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని వినతి పత్రం అందజేసిన



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం న్యూస్,నవంబర్ 05 మూసాపేట్ డివిజన్లో ఉన్న పలు సమస్యలపై వివరించి వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని వినతి పత్రం అందజేసిన మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ . పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు సురేష్ , రవి గౌడ్ , బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణలో భాగంగా ఎంటమాలాజీ సూపర్వైజర్ డి నరసింహులు

### ప్రతి ఇంటి ఇంటిలో నీటి నిల్వలను తనిఖీ చేసే ( ఏ ఎల్ ఓ )

కూకట్ పల్లి ప్రతినిధి, జనసముద్రం న్యూస్,నవంబర్ 05 సర్కిల్ కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో సర్కిల్ కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో మంగళవారం రోజు దోమల నివారణలో భాగంగా ఎంటమాలాజీ సూపర్వైజర్ డి నరసింహులు ప్రతి ఇంటి ఇంటిలో నీటి నిల్వలను తనిఖీ చేసే ( ఏ ఎల్ ఓ ) ఆంటీ లార్వల్ ఆపరేషన్ కాలనీలు అనగా కాకతీయ నగర్ కాలనీ మరియు ఆల్విన్ కాలనీ పేస్ టు మరియు ధరణి నగర్ కాలనీలలోని చేసే ఎంటమాలజీ సిబ్బందిని తనిఖీ చేయడం జరిగినది





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మొక్కుబడి తీర్చుకున్న వాచు తండా వాసులు పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 5: సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండల పరిధిలోని వాచూ తండా వాసులు గత సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డా.పి.సంజీవ్ రెడ్డి మరియు ఎంపీ.సురేష్ కుమార్ సెట్కార్ గెలుపొందాలనీ మొక్కుబడి మొక్కుకోవడం జరిగిందనీ స్థానికులు తెలిపారు భారీ మెజార్టీ తో ఎమ్మెల్యే ఎంపీ గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు కావడం తో మా తండా కి రోడ్డు సౌకర్యం త్వరలో నేవెరబోతుందని సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంగళవారం నాడు భవాని మందిర్ లో వారి ఆచారాల ప్రకారం తండా వాసులు తమ మొక్కుబడినీ తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని తండా వాసులు శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు.తండా ప్రజలతో మాట్లాడుతూ త్వరలోనే మీ తండాకు రోడ్డు పనులు ప్రారంభమవుతాయని భరోస ఇచ్చారు అదేవిధంగా కంగ్టి సుభాష్ చంద్రబోస్ కూడలి నుండి



శ్మశాన వాటిక వరకు కూడా సిసి రోడ్డు కు రెండు కోట్ల ఐదు లక్షలు నిధులు కేటాయించి టెండరు ప్రక్రియ కూడా ముగిసింది కుందుర్ వెంకట్ రెడ్డి కాంట్రాక్టర్ కు అగ్రిమెంట్ ప్రక్రియ ముగిసింది త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రంలో మాజీ జెడ్పీటీసీ సర్దార్ రాథోడ్, కుర్తే.శ్రీనివాస్ రెడ్డి పర్శ్యారామ్,రామారావు, మహిపతి నాయక్ , జాగిర్,చందర్,రాజు,వసురాం నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయండి జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ గంగారం మండల అధ్యక్షులు

మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం.నవంబర్ 5

రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల పిలుపు మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటిటీ కుటుంబ సర్వేలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి.కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలి అని సామాజిక .ఆర్థిక .కుల సర్వేలో ఆర్థికంగా వెనుకబడిన వీరికి చేయూత అంది చాలని.ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందని.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయలని .ఈ నెల 6 నుంచి జరగబోయే సమగ్ర సర్వే కుల గణన కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు.మాజీ సర్పంచులు.వార్డ్ మెంబర్లు.మాజీ చైర్మన్లు.సింగిల్ విండో డైరెక్టర్లు.గ్రామ కమిటీ అధ్యక్షులు అనుభండ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో జరిగే సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.రేపటి నుంచి ప్రారంభమయ్యే సమగ్ర సర్వేలో భాగంగా సామాజిక .ఆర్థిక.విద్య.ఉపాధి.రాజకీయం.మరియు.కుల సర్వేలో కాంగ్రెస్ శ్రేణులు తప్పకుండా పాల్గొని అధికారులతో సహాయక చర్యలు అంది చాలని.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కుల గణన అనేది ప్రజల స్థితిగతుల పై మెగా హెల్త్ చెకప్ సామాజికఆర్థిక.కుల సర్వేలో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అంది చాలని ధృఢ సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలనుమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.రైతు రుణమాఫీ.500లకే.గ్యాస్.10లక్షల వరకు ఆరోగ్య శ్రీ.200 యూనిట్ల ఉచిత విద్యుత్.ఇందిరమ్మ ఇండ్ల పథకం.విద్యార్థులకు డైట్ చార్జీలు పెంపు.వంటి అనేక పథకాలను.ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను కోరారు .

# మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యనిర్వాహక యువజన విభాగం అధ్యక్షుడిగా పానకల్ పట్టణ వాసి గోలిచంద్ నియామకం



ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం: నవంబర్ 5, (జనసముద్రం న్యూస్)

మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించుకున్నారు. సోమవారం ఆర్యవైశ్య భవనం మంచిర్యాల జిల్లాలో నిర్వహించగా, ఖానాపూర్ నియోజకవర్గ జన్నారం మండలానికి చెందిన గోలి చందు ను, మంచిర్యాల జిల్లా యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని గోలీ చందు కు అందజేశారు. ఈ సందర్భంగా గోలిచంద్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా యువజన సంఘం కార్యవర్గ అధ్యక్షుడిగా రెండు సంస్థల కాలపరిమితి ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి, అభ్యున్నతికి, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు ఆర్యవైశ్య సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సంపూర్ణ సహాయ సహకారాలు అందించి, ఆర్య వైశ్య జాతి ఆర్థిక, సామాజిక రాజకీయ వైభవం, పెంపొందించుటకు, కృషి చేస్తానని గోలిచంద్ తెలిపారు. జిల్లా కార్యనిర్రాక యువజన విభాగం అధ్యక్షునిగా నియమించిన మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య పెద్దలకు గోలిచంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య సభ్యులు, గోలిచంద్ కలిసి, ఆర్యవైశ్య మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షున్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు చిన్నతనం నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 05, (జనసముద్రం న్యూస్)ఉట్నూర్:-

రాష్ట్రప్రభుత్వంప్రభుత్వపాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీయుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలోఏర్పాటుచేసినలైబ్రరీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా రాష్ట్రంలోని పాఠశాలలను



అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలోనే చేర్పించాలని సూచించారు. పాఠశాలలో ఆంగ్లమాధ్యమంలో విద్యా బోధన అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు పిన్న వయస్సులోనే ఉన్నత లక్ష్యం పెట్టుకొని,ఆ దిశగా పయనించాలన్నారు. విద్యార్థులు పిన్న వయస్సు నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. పుస్తకాలను పఠనం చేయడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశిరు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పాఠశాలలోని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి సేకరణ దారుల వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా స్పెషల్ అధికారి శ్రీకృష్ణ ఆదిత్య




ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 05, (జనసముద్రం న్యూస్) జన్నారం:

ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో వడ్ల కొనుగోలు వరి సేకరణదారుల కేంద్రాన్ని, మంచిర్యాల జిల్లా స్పెషల్ అధికారి శ్రీ కృష్ణ ఆదిత్య కలెక్టర్ ప్రారంభించారు. మంగళవారం జన్నారం మండలంలోని మర్రిగూడ గ్రామంలో రైతుల పండించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతుల వడ్ల తూకం విషయంలో ఇలాంటి తప్పులు జరగకూడదని వరి సేకరణ దారులతో జిల్లా కలెక్టర్ అన్నారు. దళారుల వద్ద రైతులు పండించిన వడ్లను దళారులకు అమ్మీ మోసపోవద్దని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వంకు అనుసంధానం కలిగిన కేంద్రాల వద్ద రైతులు వడ్లను అమ్మాలన్నారు. వరి సేకరణదారులకు రైతులు ఎన్ని కింటన్ల వడ్లు వరి సేకరణ ధరలకు అమ్మినారు వాటికి తగిన బులిసిటీలు రైతులు తీసుకోవాలని సూచించారు. అనంతరం జన్నారం లోని మొర్రిగూడ వరి సేకరణ దారులు, మంచిర్యాల జిల్లా స్పెషల్ అధికారి శ్రీకృష్ణ ఆదిత్య కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీ మోతిలాల్, జిల్లా డి ఆర్ డి ఏ అధికారి, డిఎం అధికారి, జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఆర్ఐ భానుచందర్, ఏపిఎమ్, తూకం వేసే కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిని,రిటైర్డ్ ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు







జనసముద్రం నవంబర్ 05: డిండి : ఇటీవల వెలువడిన డీఎస్సీ, ఎస్జీటీ ఫలితాలలో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన రహమాతుల్లా ఖాద్రీ ,చింతకుంట్ల సందీప్ ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శుభ సందర్భంగా మరియు గత కొంతకాలంగా ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన భయ్యా మల్లయ్య యాదవ్ దంపతులను డిండి పట్టణ బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి,స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిండి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగిరమోనిశ్రీనివాస్,పున్న లింగమయ్య, గుర్రంసురేష్,మహమ్మద్‌రషీద్,పీర్‌మహమ్మద్, కాసుల ఐలేష్ చారి, కటికర్ల కరుణాకర్,జంతుక రెనయ్య,బికుమాండ్ల వినోద్,పొలం శేఖర్,దేవేందర్, నూకం లాలు,జహంగీర్,ఖలీల్ మరియు కుటుంబ సభ్యులు మహమ్మద్ కరీం,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే పై అధికారులకు అవగాహన కార్యక్రమం







జనసముద్రం న్యూస్ జైపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే - 2024) లో రేపటి నుండి ప్రారంభం కానున్నందున, మంగళవారం రోజున జైపూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విధి విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం సర్వే బాధ్యతలు అప్పజెప్పినఎన్యుమరేటర్లకు ప్రభుత్వ టీచర్లకు, అంగన్ వాడీ టీచర్లకు, పంచాయతీ కార్యదర్శులకు ఉపాధిహామీ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే ఫారం పై ఎన్యుమరేటర్లకు జైపూర్ తహసిల్దార్ ఎంపీడీవో ఎంపీవో ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి సర్వే క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలనిసర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులు తెలియజేయడం జరిగింది . సమావేశంలో జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మండల విద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు

# నవంబర్ 8 9 వ తేదీలలో మంచిర్యాల జిల్లాలో జరిగే సిపిఎం మహాసభలుకు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయండి సిపిఎం మండల నాయకురాలు మగ్గిడి జయ


ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 5 (జన సముద్రం న్యూస్)




ప్రజా కార్మికుల సమస్యలపైనే సిపిఐమ్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని నవంబర్ 8,9 వ తేదీలలో మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ 3వ జిల్లా మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి మహాసభలు చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకురాలు కామ్రేడ్ మగ్గిడి జయ అన్నారు జరిగేప్రభుత్వ పథకాలు మరియు ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమైందని మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ ఇవ్వడంలో ఫెయిల్ అయిందని అన్నారు, రేషన్ షాపుల్లో అన్ని రకాల వస్తువులు రావడంలేదని మాట్లాడారు,

ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కు పత్రాలు ఉన్న ఆదివాసి గిరిజన రైతులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో క్రాప్ లోన్ల కోసం బ్యాంకుల దగ్గరికి తిరిగి తిరిగి రైతులకు విష్కకు ఎత్తిపోయారని అన్నారు, రైతులకు ఇండ్లు ఇవ్వడంలో, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు మరియు ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలమైందని మాట్లాడారు.

# పోచమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తాం. మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక..



(జనసముద్రం న్యూస్)నవంబర్ 5

హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మ దేవాలయం గర్భగుడి ప్రాంగణంలో సీసీ ఫ్లాట్ ఫామ్ అభివృద్ధి పనులకు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక-శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.అభివృద్ధి పనులకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ మరియు స్థానిక 4వ,5వ వార్డు కౌన్సిలర్లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాధిక మాట్లాడుతూ పట్టణం మొత్తానికి కలిపి ఉన్న ఏకైక పోచమ్మ దేవస్థానం ఇదే అన్నారు. దేవాలయానికి రోజు రోజుకి భక్తుల తాకిడి పెరుగుతున్నందున దానికి అనుగుణంగా మా మున్సిపల్ పాలకవర్గం సహకారంతో దశల వారిగా మరింత అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు అపరాజ ముత్యంరాజు,ప్రతాప తిరుమల్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ,మున్సిపల్ ఏ ఈ సాంబరాజు,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## ఆ న్యూస్ చూసి షాక్

సినిమా ప్రచారంలో భాగంగా విడుదల చేసిన ఫొటోలను సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారానికి వాడుకోవడం కథానాయికలకు ఇబ్బందిగా మారుతున్నది. గతంలో ఓ తమిళ చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా దర్శకుడితో కలిసి సాయిపల్లవి [illegible] ఫొటోను సోషల్‌మీడియాలో వైరల్ చేసి.. వారిద్దరికి పెళ్లయినట్లుగా ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేశారు. ఆ ఫొటోలో వారిద్దరూ మెడలో పూలదండలు వేసుకొని ఉండటంతో నిజంగానే పెళ్లయిపోయిందని అందరూ అనుకున్నారు. తాజాగా ఇలాంటి పరిస్థితే కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్‌కు ఎదురైంది. తమిళ నటుడు జయం రవితో ఆమె 'బ్రదర్' అనే చిత్రంలో నటిస్తున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఇటీవల ఓ స్టిల్‌ను విడుదల చేశారు. అందులో జయం రవి, ప్రియాంక మెడలో పూలదండలు వేసుకొని ఉన్నారు. ఈ ఫొటో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రియాంక మోహన్ నిశ్చితార్థం జరిగిందంటూ వార్తలొచ్చాయి. ఈ విషయంపై ఆమె స్పందించింది. సోషల్‌మీడియాలో వచ్చిన కథనాలు చూసి షాక్ అయ్యానని పేర్కొంది. 'ఈ ఫొటో చూసి నిజమని నమ్మిన చాలా మంది తెలుగు ఇండస్ట్రీ మిత్రులు నాకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. అసలు ఏం జరుగుతుందో నాకు అర్థం కాలేదు. అది సినిమా స్టిల్ అని అందరితో చెప్పాల్సివచ్చింది. అసలు ఇలాంటి ఫొటో ఎందుకు రిలీజ్ చేశారని సినిమా టీమ్‌పై కోపమొచ్చింది.' అని ప్రియాంక మోహన్ చెప్పింది.

## రామ్‌చరణ్ స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

### బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్

ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు.



## లీడ్ రోల్.. నా డ్రీమ్!

మలైకా అరోరా.. ఐదు పదుల వయసులోనూ పాతికేళ్ల పడుచులకు ఏమాత్రం తీసిపోని సౌందర్యరాశి. సినిమాలతో సంబంధం లేకుండా నిత్యం వార్తల్లో నిలిచే బాలీవుడ్ బ్యూటీ! ఆమె గురించిన ప్రతి వార్తా ఓ సెన్సేషనే! అది అర్బాజ్ ఖాన్‌తో విడాకులైనా.. అర్జున్ కపూర్‌తో డేటింగ్ ముచ్చటైనా.. సోషల్ మీడియాలో చర్చ సాగాల్సిందే! తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మలైకా అరోరా.. తన వ్యక్తిగత, వృత్తి జీవితం గురించి కొన్ని విషయాలు పంచుకున్నది. తాను ఇప్పుడు ఎలాంటి విచారం లేకుండా జీవిస్తున్నాననీ వెల్లడించింది. 'నాపై వచ్చే విమర్శలు నన్నెప్పుడూ బాధించలేదు. పైగా ఆ ప్రతికూలతల నుంచే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నా! అంతేకాదు.. వ్యక్తిగతంగా, వృత్తిపరంగానూ నేనిప్పుడు మంచి పొజిషన్‌లోనే ఉన్నా. దానికి కారణం.. నేను తీసుకున్న నిర్ణయాలే!' అంటూ చెప్పుకొచ్చింది. ఇక కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'చాలా సినిమాల్లో అతిథి పాత్రలు, ప్రత్యేక గీతాల్లోనే నటించా. నేనే ప్రధాన పాత్రలో ఓ సినిమా చేయాలని ఉన్నది!' అంటూ తన మనసులో మాట బయటపెట్టింది మలైకా. అర్బాజ్ ఖాన్‌తో విడాకుల తర్వాత.. తనకన్నా చిన్నవాడైన అర్జున్ కపూర్‌తో డేటింగ్ కొనసాగించింది మలైకా! తాజాగా, వీరిద్దరూ విడిపోయారనే వార్త.. బీటౌన్‌లో షికారు చేస్తున్నది. ఆ బ్రేకప్‌ను ఉద్దేశించే మలైకా ఇలా మాట్లాడిందంటూ నెట్టింట చర్చ

## అమ్మాయి ఔనంది ఏకంగా..

ప్రియదర్శి, రూపా కొడువాయుర్ జంటగా ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రతిష్టాత్మక శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతున్నది. డిసెంబర్ 20న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'సారంగో సారంగా.. అమ్మాయి ఔనంది ఏకంగా.. సారంగో సారంగా ఆనందాలందుకో అనేకంగా..' అంటూ సాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, వివేక్ సాగర్ స్వరపరిచారు. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు. 'హీరో ప్రేమకథకు మూలాధారం ఈ పాట. నిత్యజీవితంలో తనకు తారసపడేవారితో కథానాయకుడు సారంగపాణి తన ప్రేమని ఎలా ఆవిష్కరించాడో ఈ పాట చూస్తే తెలుస్తుంది. హైదరాబాద్‌లోని విభిన్న ప్రదేశాల్లో ప్రియదర్శి, రూప కొడువాయూర్‌లపై వినూత్నంగా ఈ పాటను చిత్రీకరించాం. ఇందులో సరికొత్త ప్రియదర్శిని చూస్తారు' అని దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెలిపారు. నరేశ్, తనికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సహనిర్మాత: చింతా గోపాలకృష్ణారెడ్డి.

## ఫౌజీ పోరాటాలు

హీరోలు ఒకేసారి రెండుమూడు సినిమాలు చేసే రోజులు కావివి. ఒక సినిమానే ఏళ్ల తరబడి లాగుతున్న రోజులివి. కానీ ప్రభాస్ ప్రయాణం మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒకే టైమ్‌లో రెండు మూడు సినిమాలను కానిచ్చేస్తున్నారాయన. మొన్నటిదాకా 'రాజా సాబ్' షూటింగ్‌లో బిజీబిజీగా గడిపారు ప్రభాస్. ఇప్పుడు ఆ సినిమాకు కాస్త గ్యాప్ ఇచ్చి, 'ఫౌజీ' సెట్‌లోకి అడుగుపెట్టారట. హను రాఘవపూడి డైరెక్షన్‌లో పీరియాడిక్ వార్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్నది. పీరియాడిక్ వార్ సీన్స్‌ని ప్రస్తుతం ప్రభాస్‌పై చిత్రీకరిస్తున్నారని సినీ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ షెడ్యూల్ 20 రోజులపాటు జరుగుతుందట. ఇమాన్వి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. విశాల్ చంద్రశేఖర్ సంగీత దర్శకుడు.



## మూడుతోనే ముగిద్దామనుకున్నా

కండ్లతోనే కోటి భావాలను పలికించడం.. ఒక్క కాజోల్‌కే చెల్లింది! 90లనాటి కుర్రకారును తన మత్తు కండ్ల మాయలో పడేసి.. ఓలలాడించింది. 30 ఏండ్ల సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో మరుపురాని చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నది. అయితే.. పరిశ్రమకు వచ్చిన తొలినాళ్లలోనే నటనను విడిచి పెట్టాలనుకున్నట్లు కాజోల్ చెప్పుకొచ్చింది. తన తాజా చిత్రం 'దో పట్టి' ప్రమోషన్‌లో భాగంగా.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నది ఈ బాలీవుడ్ సీనియర్ హీరోయిన్. మూడో చిత్రంతోనే చిత్రసీమకు గుడ్‌బై చెప్పేద్దామని భావించానని వెల్లడించింది. ఇంకా ఏం చెప్పిందంటే.. 'నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో 'ఉధార్ కీ జిందగీ' అనే సినిమా చేశా. అది నా మూడో చిత్రం. అప్పటికి నాకు 18 ఏండ్లు ఉంటాయేమో! అప్పుడు ఇండస్ట్రీ అంతా కొత్తగా అనిపించేది. మూడో సినిమాకే ఎంతో అలసిపోయినట్లు భావించాను. భారీస్థాయి సినిమాలు చేయలేనేమో అనుకునేదాన్ని. దాంతో నటనకు గుడ్‌బై చెప్పాలనుకున్నా! అదే సమయంలో షారూక్ ఖాన్‌తో 'బాజీగర్' చేస్తున్నా! అప్పుడే షారుక్ నాకు ఓ అద్భుతమైన సలహా ఇచ్చాడు. అది నాకింకా గుర్తుంది. 'మీకు నటన తెలుసు. మీరు అద్భుతంగా చేస్తున్నారు. కానీ, ఇంకా నేర్చుకోవాలి!' అంటూ ప్రోత్సహించాడు.





Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram